MN 5 PAGE-GNT:MN 5 PAGE-GNT 01/01/01 9:02 AM Page 1



అమరావతి వార్త

# పోలీసు అమరవీరుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటాం : గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్



**గుంటూరు సిటీ, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** పోలీస్ అమరవీరుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ అమరవీరుల కుటుంబాలకు హామీ ఇచ్చారు. ఎవరైతే అమరులైన పోలీస్ కుటుంబాలు గతంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో పని చేసి ప్రస్తుతం కుటుంబసభ్యులతో గుంటూరు జిల్లాలో నివాసం ఉంటున్నారో వారి కుటుంబసభ్యులకు కూడా అండగా నిలిచి, వారి కుటుంబసభ్యులకు అవసరాల నిమిత్తం నగదును కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ సతీష్‌కుమార్ పంపిణీ చేశారు. ఇంతకుముందు ఉమ్మడి గుంటూరు జిల్లాలో పని చేసి జిల్లాలుగా విడిపోయిన తర్వాత వారి కుటుంబసభ్యులు గుంటూరు జిల్లాలో నివాసం ఉంటున్నట్లు అయితే అలాంటి వారు కూడా వారి కుటుంబసభ్యుల సమస యలు ఉంటే నేరుగా సంప్రదించవచ్చన్నారు. అదే విధంగా ఉమ్మడి గుంటూరు జిల్లాల పరంగా వేరైనప్పటికీ మనమంతా అంతా పోలీస్ కుటుంబం అని జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. విధి నిర్వహణలో అసాంఘిక శక్తుల చేతిలో అసువులు బాసిన పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం జిల్లా పోలీస్‌శాఖ ఎల్లప్పుడు కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ స్నాతకోత్సవాల్లో భాగంగా విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబసభ్యులతో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉన్న కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎస్పీ ఒక పోలీస్ కుటుంబసభ్యులతో మాట్లాడి వారి యోగక్షేమాలు, సమస్యలు, కుటుంబ స్థితిగతులు, ప్రభుత్వ పరంగా అందాల్సిన సౌకర్యాలు (బెనిఫిట్స్), గురించి ఎస్పీ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అలాగే మరణించిన పోలీస్ పిల్లల చదువులు, ఉద్యోగాల గురించి అడిగి తెలుసుకొని, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం నుండి రావాల్సిన రాయితీలు త్వరితగతిన అందేలా చూస్తామని, వారి పెండింగ్ ఫైల్స్ గురించి అడిగి తెలుసుకొని వాటికి త్వరితగతిన పూర్తి చేసేందుకు సంబంధిత డిపిఓ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ డిపార్ట్‌మెంట్ అంకితభావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. విధి నిర్వహణలో మరణించిన సిబ్బంది కుటుంబాలకు పోలీస్‌శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని, మనందరం ఒక పోలీస్ కుటుంబమని, మీకు ఎల్లవేళల గుంటూరు పోలీసులు అండగా ఉంటుందని జిల్లా భరోసా ఇచ్చారు. ప్రభుత్వం తరపున రావాల్సిన ప్రయోజనాలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటున్నామని, పోలీస్ కుటుంబసభ్యులకు ఏ సమస్య వచ్చినా తనను నేరుగా కలవవచ్చునని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జి.వి.రమణమూర్తి, ఎఆర్ అడిషనల్ ఎస్పీ హనుమంతు, ఏఆర్ డిఎస్పీ శాంతకుమార్, డిపిఓ ఏఓ వెంకటేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్‌పి సీతారామయ్య, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ. శ్రీనివాసరావు, ఆర్.ఐ.లు శ్రీనివాసరావు, శ్రీహరిరెడ్డి, డిపిఓ సూపరింటెండెంట్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా గంధం మహోత్సవం

**అమరావతి, అక్టోబర్ 21, ప్రభాత'వార్త' :** జగత్‌గురువు సుల్తాన్ ఉల్ జౌలియా గౌసే ఆజమ్ పీరానెపీర్ షహెన్షా ఏ బాగ్దాద్ మహాత్ముల వారి జెండా మహోత్సవాన్ని అలుపెరుగని అన్నదాత, నబీబుల్ జౌలియా హజరత్ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బాగ్దాది బాబా వారి దివ్య ఆశీస్సులతో, కృపాకటాక్షాలతో గ్యార్వీషరీఫ్ జెండా గంధ మహోత్సవం, మహాదివ్య అన్నసమారాధన కార్యక్రమాన్ని చీమలపాడు ఎ.ఎ.ఎం.టికె. దర్బార్ బాబె- ఏ-బాగ్దాద్ చీమలపాడు షరీఫ్‌లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు సజ్జాదా అల్ ఖాద్రియ అతాముహమ్మద్ నిజాముద్దీన్ నిజామి షాతాజ్ ఖాదరీ, ఎ.ఎ.బి.ఎస్.టి.ఎ దర్బాదర్ చైర్మన్, అతానిజాం బాబా సోమవారం ఉదయం



మీడియాకుతెలిపారు. అలు పెరుగని అన్నదాత, భారత్ సేవక్‌రత్న, సమైక్యభారత్ స్వర్ణపురస్కార్ అవార్డు గ్రహీత హుజుద్ హజరత్ బాబా ఖాదర్ జౌలియా ప్రియ శిష్యుడు, మహామానవతావాది సూఫీ పరంపరకు అసలైన వారసుడు జగత్ గురు షేక్ అబ్దుల్ ఖాదిర్ జీలానిగౌసె పాక్ మహాత్ముల ప్రతినిధి కృపాకటాక్షాలతో, దివ్య ఆశీస్సులతో 6వ గ్యార్వీ షరీఫ్ జెండా గంధ మహోత్సవం సందర్భంగా కులమతాలకతీతంగా వేలాదిమంతి భక్తులకు మహాదివ్య అన్నసమారాధన (లంగర్ షరీఫ్) (మటన్ బిర్యాని) నిర్వహిస్తున్నట్లు అతానిజాంబాబా గుంటూరు జిల్లా నుండి ఎన్.టి.ఆర్ జిల్లా వెళుతూ మీడియాకుతెలిపారు.

# టొయోటా గ్లాంజా ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్

**గుంటూరు, అక్టోబర్ 21, ప్రభాత'వార్త' :** పండుగ స్ఫూర్తిని పెంచుతూ టొయోటా గ్లాంజా యొక్క ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ ను పరిచయం చేస్తున్నట్లు టొయోటా కిర్లోస్కర్ మోటార్ ప్రతినిధులు ప్రకటించారు. కస్టమర్లు ఇప్పుడు ప్రత్యేక డీలర్‌ఫిట్టెడ్ టొయోటా జెన్యూన్ యాక్సెసరి ప్యాకేజీలను ఆస్వాదించవచ్చన్నారు. అధునాతన సాంకేతికత, సొగసైన డిజైన్, అధిక ఇంధన సామర్థ్యం కలిగిన ఈ పరిమిత ఎడిషన్ మెరుగైన పనితీరు, శైలి, సౌలభ్యంతో డ్రైవింగ్ అనుభవాన్ని మెరుగుపరుస్తుందన్నారు.

# మంగళగిరి ఎంఈవోగా శ్రీనివాసరావు బాధ్యతలు



**మంగళగిరి, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** మంగళగిరి మండల విధ్యాశాఖాధికారి-1 ఇన్‌చార్జ్‌గా కె.శ్రీనివాసరావు సోమవారం బాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి-2 ఎన్.బాబు, ఎంఆర్సీ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. శ్రీనివాసరావు ప్రస్తుతం దుగ్గిరాల ఎంఈవోగా విధులు నిర్వహిస్తూ మంగళగిరి మండల విద్యాశాఖాధికారి-1గా అదనపు బాద్యతలు తీసుకున్నారు. కార్యక్రమంలో కృష్ణప్రియ, శైలజ, నళినీ వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఆవాస్‌యోజన ద్వారా పేద ప్రజలకు ఇళ్ళు

**-నూతన యాప్ ద్వారా గృహ లబ్దిదారుల ఎంపిక**
**-మోదీ, చంద్రబాబు విజనరీ లీడర్లు**
**-కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్**







**గుంటూరు క్రైమ్, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** స్థానిక ఓ హోటల్లో కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సోమవారం ప్రధానమంత్రి ఆవాస్‌యోజన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రధానమంత్రి ఆవాస్‌యోజన కింద పేద ప్రజలకు ఇళ్ళ నిర్మాణాన్ని త్వరలో ప్రారంభించాలని గ్రామాల్లో ఇల్లు లేకుండా ఎవరూ ఉండేందుకు వీల్లేదని అధికారులకు సూచించారు. 2024-25నాటికి 2.95కోట్ల ఇళ్ళు నిర్మాణమే లక్ష్యం, ఇప్పటికి 2.66కోట్ల ఇళ్ళ నిర్మాణాలు దేశవ్యాప్తంగా పూర్తయ్యాయి. మిగిలిన 29లక్షల ఇళ్ళ నిరా ్మణాలను కూడా డిసెంబర్ కల్లా పూర్తిచేసా ్తం. వచ్చే ఏడాదిలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద 2కోట్ల ఇళ్ళ నిర్మాణలను పూర్తిచేయబోతున్నాం. దేశవ్యాప్తంగా 16రాష్ట్రాల్లో 31.73లక్షల ఇళ్ళు కేటాయించగా అందుకుగాను రూ.5,620కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని గ్రామీణాభివృద్ధి కమ్యూనియేషన్ శాఖ కేంద్ర సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరులోని ఓ హోటల్లో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి తో కలసి విలేకరుల సమావేశంలో పెమ్మసాని మాట్లాడారు. పిఎం ఆవాస్‌యోజన - గ్రామీణ పథకం కింద మంజూరైన 2కోట్ల గృహాలకు సంబంధించి లబ్ధిదారులను గురి ్తంచేందుకు ప్రధాన మంత్రి ఆవాస్‌యోజన-గ్రామీణ ప్లస్‌యవ్ ను ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆవిష్కరించారని తెలిపారు. టెక్నాలజీ ద్వారా అర్హులకు మాత్రమే లబ్ది చేకూరేలా చర్యలు తీసుకోబోతున్నామని చెప్పారు. యాప్‌పై అధికారులకు అవగాహన కల్పిస్తామని, గత ఐదేళ్ళలో నిలిచిపోయిన గృహాలను పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తామని తెలిపారు. విజనరీ లీడర్లు అయిన మోదీ, మరి విజనరీ లీడర్, మై పొలిటికల్ గాడ్ ఫాదర్ చంద్రబాబు అని డాక్టర్ పెమ్మసాని అన్నారు. అందరికీ ఇళ్ళు అనేది కేవలం నినాదంగానే ఉండిపోకుండా, నిజం చేసేలా ప్రధానమంత్రి గ్రామీణ యోజన పథకం ద్వారా ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు. గుంటూరులో ఇన్నర్‌రింగ్ నిర్మాణానికి సంబంధించి బాధితులకు నష్టపరిహారం, ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాల్సి ఉందన్నారు. ఈ ప్రాజెక్టు కు పనుల వివరాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నా మని, అన్ని కొలిక్కి వచ్చాక వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. వర్షాల కారణంగా రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులు ఆలస్యమవుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, రూరల్ డెవలప్‌మెంట్ కేంద్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శైలేష్‌కుమార్ సింగ్, కలెక్టర్ నాగలక్ష్మీ, ఐఏఎస్ అధికారులు అజయ్‌జైన్, శ్రీనివాసన్ పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి : ఎమ్మెల్యే గల్లా మాధవి



**గుంటూరు క్రైమ్, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** అసాంఘీక శక్తులనుంచి ప్రజలను రక్షించే ప్రయత్నంలో విధి నిర్వహణలో ఎంతోమంది పోలీసులు ప్రాణాలు కోలో ్పతున్నారని, వారి త్యాగాలు మరువలేనివని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. సోమవారం పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా వారి సేవలను ఎమ్మెల్యే స ్మరించుకుంటూ వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ భారతదేశం వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ప్రతిఏటా అక్టో ్బర్ 21న పోలీసు అమరవీరుల దినోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించుకుంటున్నామని విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు ఆత్మశాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు.

# ఉండవల్లి రైతుల ఆందోళన

**తాడేపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** రైతు కనీ ్నరు దేశానికి అంత మంచిది కాదనేది కేవలం మాటలకే ప్రాధాన్యం తప్పించి ఆచరణలో శూన్యం అనటానికి నిదర్శనం ఈ ఘటన అంటూ వాపోతున్నారు రైతులు. తాజాగా ముఖ్యమంత్రి భద్రత పేరుతో అధునాత ఇనుపగడ్డర్లను ఏర్పాటుచేస్తు న్నారు పోలీసులు. పోలీసుల తీరుపై స్థానిక రైతులు తమ పోలాల్లోని పంటను తీసుకొని వెళ్ళే కొండవీటి వాగు ఉండవల్లి గుహల వద్ద ఈ అడ్డంకులు. తాము గతంలో రాజధానికి పొలాలను ఇవ్వలేదని ఇప్పుడు ఇలా చేసైనా తమ పొలాలను ఇచ్చేంతలా చేసే ప్రయత్నంలో భాగమే అంటున్న కొందరు స్థానిక రైతుల ఆవేదనను వ్యక్తంచేశారు.



ప్రభుత్వం ప్రజలకు న్యాయం చేయాలే కాని ఇలా రైతులను సైతం ఇబ్బందులు పడేలా చేయడంపై టిడిపి జిల్లా రైతు సంఘం అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్ళిన స్థానిక రైతులు. ఆయనతోపాటు పలువురు రైతులు ముఖ్యమంత్రి నివాసానికి వెళ్ళి తమ గోడు అక్కడున్న పోలీసు అధికారులకు తెలిపినా ఫలితం శూన్యం. తామేమి సంఘ విద్రోహ శక్తులం కాదని కేవలం రైతులం అనే విషయం పరిగణనలోనికి తీసుకోండి మహాప్రభో? ఇప్పటికైనా రైతులకు ఈ రాష్ట్ర అధిపతి రాష్ట్ర ముఖ్యమంత్రే న్యాయం చేయాలని రైతుల గోడు చెప్పేందుకు అవకాశం ఇవ్వాలని, తమకు అండగా ఉండాలని కోరుకుంటున్నారు ఉండవల్లి రైతులు.

# అట్టహాసంగా కాశ్మీరీ యువ సమ్మేళనం





**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** వర్సిటీలో భారత ప్రభుత్వం, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ గుంటూరు నెహ్రుయువ కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం నుంచి 6రోజులపాటు జరిగే 4వ కాశ్మీర్ యూత్ ఎక్సేంజ్ కార్యక్రమం డాక్టర్ వేణుగోపాలరెడ్డి సెమినార్ హాల్లో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో కాశ్మీర్‌లోని 6జిల్లాలైన పుల్వామా, బడ్గామ్, శ్రీనగర్, కుప్వారా, బారాముల్లా, అనంతనాగ్ నుంచి మొత్తం 132మంది యువతీ యువకులు హాజరయ్యారు. కార్యక్రమంలో నెహ్రు యువ కేంద్ర సంఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంచాలకులు అంశుమాన్ ప్రసాద్ దాస్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎన్నికచేయబడిన నెహ్రు యువకేంద్రాల్లో గత మూడు సంవత్సరాలుగా జరుగుతుందన్నారు. కాశ్మీరి యువ సమ్మేళనం కార్యక్రమం నెహ్రు యువ కేంద్ర సంఘటన్, కాశ్మీరీ యువకుల్లో జాతీయ ఐక్యత, సమగ్రతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహిసు ్తన్నారు. అలాగే కాశ్మీరీ యువతకు ఇక్కడి సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, ఆహారపు అలవాట్లు సహా కేం ద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు గురించి యువ సమ్మేళనంలో వివరిస్తారన్నారు.



ప్రత్యేక అతిధిగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విసి ఆచార్య కె.గంగాధరరావు మాట్లాడుతూ మనదేశంలో యువత ఎక్కువగా ఉన్నారని, జాతీయ ఐక్యత, సమగ్రత, శాంతి ప్రతిపాదకులుగా యువతీ యువకులు వ్యవహరించేలా అవగాహన కల్పించడం అలాగే దేశంలోని సాంస్క ృతిక, పారిశ్రామిక, చారిత్రాత్మక, పర్యాటక విదా ్యపరమైన ప్రముఖ ప్రదేశాలను సందర్శించేందుకు అవకాశం యువ సమే ్మళనం వలన కలుగుతుంద న్నారు. గుంటూరు నెహ్రు యువ కేంద్ర జిల్లా యువ అధికారి కిరణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ వివిధ అంశాలపై కార్యశాలలు అలాగే రెండురోజుల క్షేత్రస్థాయి సందర్శనలతో కార్యక్రమం జరగ నుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతిశాఖ సహకారంతో నిర్వహిస్తున్నా మన్నారు. కార్యక్రమం లో యూని వర్సిటీ రెక్టార్ ఆచార్య కె.రత్నషీలా మణి, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య దివ్యోతేజో మూర్తి, ఓఎస్‌డి ఆచార్య ఆర్‌విఎస్‌ఎస్ ఎన్ వి రవికుమార్, డిఆర్‌డిఓ ప్రాజెక్టు డైరెక్టర్ టి.వి.విజయలక్ష్మీ, నెహ్రు యువకేంద్ర వైజాగ్ జిల్లా యువఅధికారి జి.మహేశ్వరరావు గౌరవ అతిధులుగా హాజరై ప్రసంగించారు. కామన్ మాన్ సురేష్ గుప్తా, పా ్లస్టిక్ వినియోగంపై నియంత్రం గురించి వివరించారు. ఈ సందర్భంగా సిబిసి, డిఆర్‌డిఏ, మెప్మా డిపార్ట్‌మెంట్ తరుపున స్టాల్స్ ఏర్పాటుచశారు. కార్యక్రమంలో కాశ్మీరి యువత సాంస్కృతిక ప్రదర్శనతో సందడి చేశారు.

# విధి నిర్వహణలో అసువులు బాసీన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయం : బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి

**బాపట్ల, అక్టోబర్21, ప్రభాతవార్త:** విధి నిర్వహణలో అసువులు బాసీన పోలీస్‌ల త్యాగాలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ తుషార్ దూడి అన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద పోలీసు అమరవీరుల సంస్మరణ స్థూపానికి పోలీసు సిబ్బందితో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు ధైర్య సాహసాలతో జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేస్తున్నారన్నారు. సమాజంలో అసాంఘిక శక్తులతో పోరాడుతూ అనేక మంది విధినిర్వహణలో అసువులు బాసారన్నారు. పోలీసు సిబ్బంది చేస్తున్న సేవలు ఎనలేనివని కొనియాడారు. సమాజంలో ఫ్రెండ్లీ పోలీసుగా ప్రతి ఒక్కరూ ఉండాలని సూచించారు. గ్రామాలలో పల్లె నిద్ర కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. ప్రతి గ్రామంలో ప్రజల సమస్యలను తెలుసుకొని సత్వరమే పరిష్కార దిశగా ఆలోచన చేయాలన్నారు. దింతో పోలీసులపై ప్రజలకు నమ్మకం కలుగుతుందన్నారు. పోలీసుల అమరవీరుల వివారాలతో షహీద్ పుస్తక్ టోలిని ఆర్‌ఎస్‌ఐ ఎన్ గోపి ధీరేచల్‌లో వచ్చిన ముఖ్యఅతిధికి అందజేశారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 214మంది పోలీసులు విధినిర్వహణలో ప్రాణాలు కొల్పోయారని వారిలో ఇద్దరు మన రాష్ట్రానికి చెందినవారని తెలిపారు. ఇటీవల సంభవించిన వరదలలో పోలీసు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి ఎంతో మంది ప్రజల ప్రాణాలను కాపాడన్నారు. రోజుల తరబడి వరదముంపు గ్రామాలో ఉండి ప్రజలకు ఎటువంటి ప్రాణహాని లేకుండా పోలీసు సిబ్బంది విధులు నిర్వహించిన తీరు ఎంతో అభినందనీయమన్నారు. ఎటువంటి వాతావరణ పరిస్థితులోనైనా హోంగార్డు స్థాయినుండి ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తు ప్రాణాలను సైతం లెక్కచేయకుండ బాధ్యతగా వ్యవహరిస్తున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈనెల 21నుండి 31వరకు పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. పోలీసులలో ఐక్యతాభావం పెంపోందించే విధంగా ప్రతి ఒక్కరూ ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, అడిషనల్ ఎస్పీ టిపి విఠలేశ్వర్, డిఎస్పీ జి రామాంజనేయులు, చీరాల డిఎస్పీ పి జగదీష్ నాయక్, రేపల్లె డిఎస్పీ ఎ శ్రీనివాసరావు, ఎఆర్‌డిఎస్పీ ఎస్ చంద్ర మోహన్‌లు పాల్గొని పోలీసు అమరవీరుల స్థూపానిక పుష్పగుచ్చాల తో ఘననివాళులర్పించారు.





పోలీసుల అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తున్న బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూడి

# నా భర్తకు ఏ హాని జరిగినా పూర్తి భాధ్యత ప్రభుత్వం వహించాలి

## - బోరుగడ్డ అనిల్ భార్య మౌనిక



**గుంటూరు విద్య, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** నా భర్త బోరుగడ్డ అనిల్ ఏ తప్పు చేయనప్పటికీ పోలీసులుకావాలనే కక్షపూరితంగా అక్రమ కేసులు బనాయించారని, ప్రభుత్వం ఆయన్ను కావాలనే వేదిస్తుందని, మేము జాతీయ ఎస్సీ కమీషన్‌కు ఫిర్యాదు చేశామని, కమిషన్ తక్షణమే స్పందించి కేసును విచారించేందుకు ముందుకు వచ్చింది, అందుకు కమిషన్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నామని బోరుగడ్డ అనిల్ భార్య మౌనిక తెలిపారు. నా భర్తకు ఎలాంటి హాని కలిగిన పూర్తి బాద్యత ప్రభుత్వం వహించాల్సి ఉంటుందని మౌనిక పేర్కొన్నారు. సోమవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మౌనిక మాట్లాడారు. ఏదైనా తప్పు జరిగి ఉంటే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి, చట్టాన్ని వారి చేతుల్లోకి తీసుకోకూడదని అన్నారు. అలాంటివారు చట్టం ముందు దోషులే అవుతారని వెల్లడించారు. ఆయనకు ఎలాంటి హాని జరిగిన మానవహక్కుల కమీషన్‌ను ఆశ్రయిస్తామని అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిల్లలను నా భర్త ఎప్పుడూ దూషించలేదని, నాకు కూడా పిల్లలున్నారని, అనిల్ ఏనాడు ఆడపిల్లలపై ఏలిగేషన్ చేయలేదని మౌనిక పేర్కొన్నారు. రాజధానిలో తమ పొలాలను ప్రభుత్వం అనధికారికంగా తీసుకోవడాన్ని అడ్డుకున్నందుకు కక్ష కట్టి రౌడీ షీట్ ఓపెన్ చేశారని ఆరోపించారు. పవన్ కళ్యాణ్ పిల్లలను దూషించినట్లు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో ట్రెండ్స్ సరికాదని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. కేంద్రమంత్రి రాందాస్ హతవాలే ఫోన్లో అనిల్ గురించి నన్ను అడిగి తెలుసుకున్నారని, అందుకు ఆయనకు కృతజ్ఞతలు అని మౌనిక పేర్కొన్నారు.

# బిగ్ దీపావళి విక్రయాలను ఆవిష్కరించిన షాప్సీ

**విజయవాడ, అక్టోబర్ 21, ప్రభాత'వార్త' :** భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతూ, అధిక విలువ కల ఇకామర్స్ వేదిక ఫ్లిప్‌కార్ట్ వారి షాప్సీ ఈనెల 29 వరకు సాగే బిగ్ దీపావళి సేల్‌తో వినియోగదారులకు ఆనందం కలిగిస్తున్నట్లు సంస్థ ప్రతినిథులు తెలిపారు. గ్రాండ్‌షాప్సీ మేళా, ది బిగ్ బిలియన్ డేస్ సేల్స్, ప్రస్తుతం జరుగుతున్న దీపావళి స్వాగత్ సేల్‌ల విజయాల నేపథ్యంలో కొనసాగుతున్న ఈ పండుగ అమ్మకాలు అసాధారణమైన ఎంపికతో కూడిన డీల్స్‌ను అందిస్తాయని, 20 లక్షలకు పైగా పండుగ నిత్యావసరాలతో, కొనుగోలుదారులు భారతదేశం యొక్క ప్రకాశవంతమైన, వైవిధ్యమైన సంప్రదాయాలను ప్రతిబింబించే ప్రత్యేకమైన ఉత్పత్తులను కనుగొనవచ్చన్నారు. ఈ దీపావళి పండుగ సీజన్ స్ఫూర్తిని అసమానమైన షాపింగ్ అనుభవాన్ని అందించడానికి షాప్సీ కట్టుబడి వుందన్నారు.

# యువసంగం దరఖాస్తుల స్వీకరణ ఈనెల 25వరకు గడువు పెంపు

**విజయవాడ, అక్టోబర్ 21, ప్రభాత'వార్త' :** ఏక్‌భారత్ శ్రేష్ట భారత్ కార్యక్రమం కింద కేంద్రమంత్రిత్వ శాఖ ప్రారంభించినప్రత్యేక కార్యక్రమం యువసంగంలో పాల్గొనడానికి దరఖాస్తుల స్వీకరణ తేదీని ఈనెల 25 వరకు పొడిగించినట్లు విద్యామంత్రిత్వ శాఖ సీనియర్‌అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంకింద వేలాది మందియువతకు తమ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ప్రాతినిథ్యం వహించే అవకాశం కలుగుతుందన్నారు. ఇది యువసంఘం యొక్క 5వ దశ అన్నారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ఈనెల 25వరకు తెరిచివుంటాయని, 18 నుండి 30 సంవత్సరాల వయుస్సు కలిగి, ఆసక్తికలవారు ప్రధానంగా విద్యార్థులు, ఎన్ఎస్ఎస్, ఎన్‌వైకెఎస్ వాలంటీర్లు, ఉపాధి/స్వయం ఉపాధి పొందిన వ్యక్తులు మొదలైన వారు గడువుకంటే ముందుగా యువసంఘం పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవచ్చన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్‌కు ఏఎన్‌యు భారీ విరాళం

**-సీఎం చంద్రబాబు కు అందజేసిన విసి గంగాధరరావు, అధికారులు -ఉద్యోగుల వితరణ అభినందనీయం సీఎం చంద్రబాబు**



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** సీఎం రిలీఫ్ ఫండ్‌కు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉదో ్యగులు భారీ విరాళాన్ని అందజేశారు. రూ.18,22,106లను సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలసి అందజేశారు. పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు దూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కంచర్ల గంగాధరరావు, రెక్టార్ ఆచార్య కె.రత్న షీలా మణి, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం లతోపాటు వర్సిటీ అధికారులు ఉన్నారు. విజయవాడల సంభవించిన వరదల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక చర్యలు అభినందనీయమని విసి పేర్కొన్నారు. ఉద్యోగులు అందించిన భూరి విరాణం పట్ల సీఎం చంద్రబాబు సంతోషం వ్యక్తంచేసి ఉద్యోగులను అభినందించారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం తనవంతు సహాకారం అందిస్తుందన్నారు. ఈ సందర్భంలో అధికారులు ఆచార్య వి.రవికుమార్, ఆచార్య ఎం.సుబ్బారావు, ఆచార్య జి.రత్నాకర్, డాక్టర్ జి.అనిత, డాక్టర్ ఎవివిఎస్ స్వామి, డాక్టర్ గోపి కృష్ణ, మాజీ ఓఎస్‌డి ఆచార్య జడ్ విష్ణువర్ధన్, వికాస కార్యదర్శి కావూరి శ్రీనివాసరావు, ఎసీ ్స యూనియన్ అధ్యక్షులు కె.కోటేశ్వరరావు, వై రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

MN 6 PAGE-GNT:MN 6 PAGE-GNT 01/01/01 9:05 AM Page 1



# పోలీసుల త్యాగాల ఫలమే మన సురక్షా సమాజం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, అక్టోబర్21,ప్రభాతవార్త:** నేడు మనమంతా భద్రంగా ఉంటున్న సురక్షా సమాజం ఎంతోమంది పోలీసుల త్యాగాల ఫలమేనని మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పగలు, రాత్రి అన్న తేడాలేకుండా 365రోజులు, 24గంటలు ప్రజల భద్రత కోసం అందుబాటులో ఉండే ఏకైక విభాగం పోలీస్ అని కొనియాడారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం నరసరావుపేటలోని కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పాల్గొని ప్రసంగించారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగమంటేనే ఒక సవాల్ అన్నారు. ఒకపక్క శాంతిభద్రతలు పరిరక్షిస్తూనే, మరొపక్క ప్రజలకు నిత్యం అండగా ఉన్నామని భరోసా అందించాల్సి ఉందన్నారు. పల్లెలు, పట్టణాలు, నగరాలు ఇలా ఎక్కడ నివసించే



పోలీస్ అమరవీరులకు పుష్పాంజలి ఘటిస్తున్న మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి

ప్రజలకైనా ఏ ఆపద వచ్చినా వారికి వెంటనే గుర్తొచ్చేది పోలీస్‌లే అని తెలిపారు. 24గంటలు ప్రజల ధన,మాన,ప్రాణాలను కాపాడేందుకు తమ జీవితాలను సైతం ఫణంగా పెట్టి సేవలు అందిస్తున్నారని కొనియాడారు. గంజాయి అక్రమ రవాణా అరికట్టడంతోపాటు అసాంఘీక కార్యక్రమాలకు అడ్డుకట్టవేయడం పోలీసులు చూపుతున్న చొరవ ప్రశంసనీయ ఎమైనదని పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించు కుంటూ వాటిని గౌరవిం చడమే వారికి మనమిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. గత ప్రభుత్వంలో వారి సంక్షేమం, అవసరాలను పూర్తిగా విస్మరించినా, కూటమి ప్రభుత్వంలో తిరిగి పరిస్థితులు చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నా మన్నారు. ఒత్తిడులు లేని పని విధానం ద్వారా ప్రజలకు చేరువయ్యే అవకాశం కల్పిస్తున్నామని, రాజకీయాలకు అతీతంగా శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్య మంత్రి కూడా స్పష్టంగా ఆదేశించిన విధానాన్ని ఈ సందర్భంగా ప్రత్తిపాటి గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అరుణ్‌కుమార్, జిల్లా ఎస్‌పి కె శ్రీనివాసరావు, డిఎస్‌పి కె నాగేశ్వరరావు, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్‌లు పాల్గొని పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించారు.

# ఎమ్మెల్సీ ఓట్ల నమోదులో పార్టీ శ్రేణులు చురుకైన పాత్ర పోషించాలి : ఎమ్మెల్యే ఆనందబాబు

**వేమూరు అక్టోబరు 20 (ప్రభాతవార్త) :** పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి ఓటర్ల నమోదు కార్యక్రమంలో పార్టీ శ్రేణులు చురుకైన పాత్ర పోషించాలని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు విజ్ఞప్తి చేశారు. సోమవారం సాయంత్రం వేమూరులో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం స్థానిక లక్ష్మీగణపతి కళ్యాణ మండపంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నక్కా




ఆనందబాబు మాట్లాడుతూ కృష్ణ, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం నుండి మనందరి ప్రియతమ నాయకులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పోటీ చేయుచున్నందున ప్రతి కార్యకర్త పట్టభద్రులను ఓటరుగా చేర్చే బాధ్యత తీసుకోవాలన్నారు. పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు గుంటూరు కృష్ణ, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకునే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా ఈనెల 26వ తేది నుండి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమవుతుందని దీనిపై దృష్టి సారించి గత ఎన్నికల్లో పని చేసిన మాదిరిగా చిత్తశుద్ధితో పని చేసే పార్టీ ప్రతిష్ట పెంచే విధంగా పని చేయాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు తీసుకున్న ప్రతి కార్యకర్తకు ప్రమాదవం సంభవిస్తే ఐదు లక్షల ఇన్సూరెన్స్‌తో పాటు పార్టీ పరంగా పది వేలు అందించేందుకు పార్టీ అధినేత చంద్రబాబునాయుడు చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. ఓటర్ నమోదు కొరకు ప్రత్యేక టీమ్‌లో ఏర్పాటు చేయడం జరిగిందని వారు గ్రామాల్లో నాయకులను దగ్గర పెట్టుకుని సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తి చేస్తారని తెలిపారు. పార్టీ శ్రేణులు ఈ రెండిటిపై దృష్టి సారించి వేమూరు నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం దకే విధంగా కృషి చేయాలని ఆనందబాబు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు, డాక్టర్ కనగాల మధుసూధన్‌ప్రసాద్, తూనుగుంట్ల సాయిబాబు, ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు దండే సుబ్బారావు, వాకా శేషుబాబు, మైనేని మురళీకృష్ణ, షేక్ హనీఫ్, గోపాలం సుబ్బారావు, మన్నే పసి, వేల్పుల రవిప్రసాద్, దాది లక్ష్మణరావు, ఉక్కుర్తి నాగేశ్వరరావు, కంచి సీతారామయ్య, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం: ఎమ్మెల్యే వేగేశన

**బాపట్ల,అక్టోబర్21,ప్రభాతవార్త:** నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతోనే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందనిబాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.స్థానిక



పార్టీకార్యాలయం లోవైద్య సోమవారం అనారోగ్య బాధితులకు సిఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబాలకు కార్పోరేట్ స్థాయిలో వైద్యం అందజేస్తుందన్నారు.పేదలకు అండగా ఉండే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అన్నారు.బాపట్ల నియోజకవర్గంలో పిట్టలవాని పాలెం మండలం,మంతెనవారిపాలెం గ్రామానికి చెందిన మంతెన లక్ష్మీ ప్రసన్న కు 8లక్షల రూపాయలు,కర్లపాలెంమండలం యాజలి గ్రామానికి చెందిన తాంద్ర సాయి శ్రీరామకృష్ణకు రూ.2లక్షల42వేల109 రూపాయలు, ప్యార్లి గ్రామానికి చెందిన ఎమ్ మురళి కృష్ణా రెడ్డికి రూ.1లక్ష75వేల 178, బాపట్ల మండలం ఈస్ట్ బాపట్లకు చెందిన జంపని శివ ప్రసాద్‌కు రూ.40వేలు,నల్లమోతు వారిపాలెంకు చెందిన గ్రంధి వెంకట రమణకు రూ.37వేల378,బాపట్ల పట్టణానికి చెందిన దుడ్డు రమేష్‌కు రూ.20వేల రూపాయలు మొత్తంగా నియోజక వర్గంలో 13లక్షల14వేల 645 రూపాయల చెక్కులను బాధితులకు అంద జేశామన్నారు.నియోజకవర్గంలో పేద కుటుంబాలు ప్రవేటు వైద్యశాలలో చికిత్స పొందితే రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి ధరఖాస్తు చేసు కోవాలని అటువంటి వారికి ప్రభుత్వం చెక్కులను అందజేస్తుందన్నారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు,పమిడి భాస్కరరావు, మందపాటి ఆంద్రేయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనుల్లో అవకతవకలు లేకుండా చూడాలి: ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల, అక్టోబరు 21 ప్రభాతవార్త:** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథంలో అవకతవకలు లేకుండా చూడాలని జిల్లా ఉపాధి హామీ అధికారులకు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. సోమవారం పంచాయతీరాజ్ అతిథిగృహంలో జిల్లా ఉపాధిహామీ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పలు సూచనలు చేశారు. పని అడిగిన ప్రతి కూలీకి పని కల్పించాలని, పనిలేదని ఎవరూ అనకూడదన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో పచ్చదనం



పెంపొందించడానికి విరివిగా చెట్లు నాటాలని, ఉపాధి పనులు కేటాయింపులు, నిర్వహణలోనూ అక్రమాలకు తావు లేకుండా చూడాలన్నారు. ఉపాధి పనుల వల్ల కూలీలతోపాటు ఆ పని ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని సూచించారు. పంచాయతీరాజ్ అతిథి గృహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అతిథి గృహంలోని గదులను, ఫర్నీచర్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలక్ట్రికల్ బోర్డులు సరిగా లేకపోవడాన్ని ఆయన గమనించి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అతిథిగృహాలు సరైన మెయింటినెన్స్ లేకపోతే ఎలా అని వారిని ప్రశ్నించారు. వెంటనే మరమ్మతులు నిర్వహించి అందుబాటులోకి తేవాలని సూచించారు.

# కాలనీ వాసులకు నిత్య అవసర సరుకుల పంపిణీ

**యడ్లపాడు, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీవాసులకు నిత్య అవసర సరుకులను పట్టణానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ అసిస్ట్ అధ్వర్యంలో సంస్థ డైరెక్టర్ కృష్ణ హరీష్ పంపిణీ చేశారు. సోమవారం కాలనీలో సమావేశం ఏర్పాటుచేసి మొత్తం వెయ్యి కుటుంబాలకు ఫీడ్ ఇండియా మరియు మై టు ఫండ్ సంస్థల సంయుక్త



సహకారంతో బియ్యం, కందిపప్పు, నూనె, గోధుమపిండి, బిస్కెట్ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ కృష్ణ హరీష్ మాట్లాడుతూ గత నెల రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు పనులు లేక ఇబ్బంది పడుతున్న వారిని అదుకోవాలన్న ఉద్దేశంతో అయా కుటుంబాల వారికి నిత్యఅవసర సరుకులను అందజేయటం జరిగిందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి ప్రభావతి, సంస్థ కో-అర్డినేటర్ డేవిడ్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్‌తో ఆర్థికపరమైన ఊరట: తెదేపా మండల అధ్యక్షులు అబ్బిరెడ్డి

**రెంటచింతల, అక్టోబరు 21 ప్రభాతవార్త:** వివిధ రకాల జబ్బులతో బాధపడేవారికి ముఖ్యమంత్రి సహాయనిధి డబ్బులు ఎంతో చేయూతనిస్తాయని వైద్యపరంగా ఎంతోకొంత ఆ నిధుల ద్వారా తోడ్పాటు లభిస్తుందని తెదేపా మండల అధ్యక్షులు చపారపు అబ్బిరెడ్డి అన్నారు. సోమవారం రెంట చింతలకు చెందిన బోయిన లక్ష్మయ్యకు రూ.76,372 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. జబ్బులతో ఇబ్బంది పడేవారు ఎవరైనా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా



సహాయం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు సుమంత్‌రెడ్డి, బోడపాటి రామకృష్ణ, మొండెద్దు శౌర్రెడ్డి, మూలి రాయపరెడ్డి, ఇన్నారెడ్డి తదితరులు ఉన్నారు.

# పేదఆర్యవైశ్యుల అభివృద్ధికి వాసవీ క్లబ్ కృషి

## -వీసీఇ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ప్రసన్నరావు

**మాచర్ల, అక్టోబరు 21 ప్రభాతవార్త:** పేదఆర్యవైశ్యుల అభివృద్ధికి వాసవీ క్లబ్ కృషి చేస్తుందని వీసీఇ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సగ్గుల ప్రసన్నరావు అన్నారు. ఆదివారం రాత్రి స్థానిక వైభవ రెసిడెన్సీలో మేడం రికాన్ వైభవం సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పేద, మధ్య తరగతి వారిర అభివృద్ధి కోసం, వారికి తమవంతు సహాయ సహకారాలందించేందుకు కల్వకుంట్ల చంద్రశేఖర్‌గుప్తా హైదరాబాదులో 1961లో వాసవీ క్లబ్ సేవాసంస్థను స్థాపించారన్నారు. 11 మందితో ప్రారంభించి వేలాది క్లబ్‌లతో, లక్షలాది మంది సభ్యులతో ఈ క్లబ్ నేడు 100 కోట్లకు పైగా నగదుతో



తమ సేవలను అందిస్తుందన్నారు. వాసవీక్లబ్ డిస్ట్రిక్ 204ఎ గవర్నర్ కె.శివసుబ్రహ్మణ్యం క్యాబిన్ సెక్రటరీ నాగమల్లేశ్వరరావు, వైస్ గవర్నర్ సూరే వెంకట కోటిలింగం, వెంకట అప్పారావు, డిస్ట్రిక్ క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ అనిత వెంకటప్రసాద్, డిస్ట్రిక్ ప్రోగ్రాం ఆఫీసర్ వెలుగూరి వెంకటేశ్వర్లు, మునగాలి చిరంజీవి, బవిరిశెట్టి రామారావులు ప్రసంగించారు. కేవలం ఒకే సామాజిక వర్గానికి ఆర్యవైశ్యులందరూ ఏకమై ఏకంగా 100 కోట్లపై చిలుకు ధనంతో కుల, మత రహితంగా పేద వర్గాలందరికీ సేవలందిస్తున్న గొప్ప సంస్థ వాసవీక్లబ్ అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఒరుగంటి చెన్నకేశవరావు, కపలవాయి ప్రసాదరావు, సెక్రటరీ పందిరి నరసింహారావు, చుందూరు సత్యనారాయణ, బచ్చు రాజ్‌కుమార్, తిరివీధి వెంకట నాగేశ్వరరావు, మేడా వెంకటలక్ష్మి, కారంపూడి, దాచేపల్లి, తంగెడ, దుర్గి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుకు రెండు గ్రామాల నుండి 59అర్జీలు

**యడ్లపాడు, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మైదవోలు రెవెన్యూ పరిధిలోని మైదవోలు, లింగారావుపాలెం గ్రామాలలో



సోమవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో రైతుల నుండి 59 అర్జీలు అందాయని తహాశీల్దార్ విజయశ్రీ తెలిపారు. మైదవోలు గ్రామంలో 26, లింగారావుపాలెం గ్రామంలో 33 అర్జీలు వచ్చాయని, అన్నీ భూ సర్వేకు సంబంధించి, మ్యూటేషన్, ఎల్‌పి నెంబర్లు, భూ కొలతలలో మార్పులకు సంబంధించిన వన్నారు. గ్రామ సదస్సులు పూర్తిఅయిన వెంటనే వీటిపై ఉన్నతాధికారుల అదేశాలను సారంగా పరిష్కారం చేయటం జరుగుతుంద న్నారు. కార్యక్రమంలో డిప్యూటి తహాశీల్దార్ అనురాధ, మండల సర్వేయర్ సురేంద్రనాద్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వేలో తప్పులు సరిచేయాలి

**రెంటచింతల, అక్టోబరు 21 ప్రభాతవార్త:** రీ సర్వేలో తప్పులు నెలకొన్నాయని వాటిని సరిదిద్దాలని కోరారు. సోమవారం తుమ్మకోట గ్రామంలో ఆర్ఐ పల్లా రామకృష్ణ ఆధ్వర్యంలో సర్వే గ్రామ సభలను నిర్వహించారు. తమ భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని అయిదు గురు దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో నరసింహారావు, సర్వేయర్లు అర్జున్, బాలసైదులు, రవీంద్రారెడ్డి రైతులు పాల్గొన్నారు.




# గ్రామాల్లో అభివృద్ధి పనులను పరిశీలించిన కేంద్ర బృందం

మాచర్ల, అక్టోబరు 21 ప్రభాతవార్త: మాచర్ల మండలం ఏకోనాంపేట, లింగాపురం గ్రామాల్లో



ఎన్‌ఎల్‌ఎం కేంద్ర బృందం సోమవారం పర్యటించింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులను వారు పరిశీలించారు. ఈ బృందంలో ప్రతినిధులు లోహిత్, శ్రీరామ్ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్లు సిద్ధ లింగమూర్తి, బాలునాయక్, ఎంపీడీఓ ఫణికుమార్, డీఈ విభూషణ్, ఈవోపీఆర్‌డీ కోటేశ్వరరావు, ఏపీఓ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేయు ప్రాంతాలు

**చిలకలూరిపేట, అక్టోబర్21,ప్రభాతవార్త:** పట్టణంలో విద్యుత్ స్థంభాలు మార్చుతున్న సందర్భంగా మంగళవారం ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 2గంటలవరకు టౌన్2 పరిధిలోని సుభానినగర్, రాగన్నపాలెం, పురుషోత్తమపట్నం పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్‌శాఖ డిఈఈ ఆర్ అశోక్‌కుమార్ సోమవారం తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

# ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిడివో

**నూజెండ్ల, అక్టోబర్21,ప్రభాతవార్త:** మండలంలో ఈ నెల 22 నుంచి 25వ వరకు సచివాలయాల్లో ఆధార్ సేవలు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపిడివో ఉమాదేవి తెలిపారు. 22వ తేది ఉప్పలపాడు,జంగాలపల్లి, 23న కంభంపాడు, తలార్లపల్లి, 24న పమిడిపాడు,ములకలూరు, 25న పమిడిపాడు, పువ్వాడ గ్రామ సచివాలయాల నందు ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.



# దోమలను నియంత్రించడంలో ప్రజలకు అవగాహన అవసరం

## -జిల్లా మలేరియా అధికారి కె.సుబ్బరాయణం

**తెనాలి, అక్టోబరు 21 (ప్రభాతవార్త) :** దోమలను నియంత్రించడంలో ప్రజలకు అవగాహన అవసరమని ఆ దిశగా పట్టణం లోని పలు ప్రాంతాల్లో ప్రజల వద్దకే వెళ్ళి



దోమలను నియంత్రించడంలో తగు సూచనలు ఇవ్వడం జరుగుతోందని జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం పేర్కొన్నారు. పట్టణంలోని నాజరుపేటలోని పుట్టా వారి వీధి, చెంచుపేట, కోగంటి శివయ్య మున్సిపల్ హైస్కూల్ ఏరియాలలో స్థానిక మలేరియా సిబ్బందితో కలిసి జిల్లా మలేరియా అధికారి ఇంటింటికి సర్వే నిర్వహించి దోమలు, వాటి ద్వారా వ్యాపించే వ్యాధులపై అవగాహన కల్పించారు. నివాస ప్రాంతాలలో అనవసర నీటి నిల్వలను తొలగించుతూ నీటి నిల్వల వల్ల కలిగే అనర్థాలను గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, కరపత్రాలను పంపిణీ చేశారు. మలేరియా వైద్య సహాయము అవసరమైన వారు సమీపంలోని పట్టణ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో గాని, తెనాలి ప్రభుత్వ ఆసుపత్రిలో గాని ఉచిత పరీక్షలతో పాటు మందులను కూడా పొందవచ్చునని తెలిపారు. 2027నాటికి మలేరియా జీరో కేసులు కావాలని, 2030నాటికి మలేరియా రహిత దేశంగా చేయాలని ఉద్దేశ్యంతో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకర్‌రెడ్డి, ఆరోగ్య విస్తరణాధికారి అందెబాల చంద్రమౌళి, పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, గ్రామీణ సబ్ యూనిట్ అధికారి వంగల పున్నారెడ్డి, సదాశివ, గణేష్, ఫైలేరియా సీనియర్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, ఆరోగ్య కార్యకర్తలు షేక్ రషీద్, షేక్ నవీద్ పాల్గొన్నారు.

# పీడిత ప్రజల ఊపిరి కామ్రేడ్ కోటయ్య

**దుర్గి, అక్టోబరు 21 ప్రభాతవార్త:** పీడిత ప్రజల ఊపిరి కామ్రేడ్ కోటయ్య అని ప్రజాసంఘాల నేతలు కొనియాడారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కామ్రేడ్ బరిసె కోటయ్య సంస్మరణ సభ సోమవారం



మండల పరిధిలోని అడిగొప్పలలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోతయ్య తన కొనఊపిరి వరకు పీడిత ప్రజల పక్షాన నిలబడి పోరాడారన్నారు. పీడీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కోటయ్యకు పలువురు ఆయన సేవలను కొనియాడి నివాళులర్పించారు. పీడీఎం సీనియర్ నాయకులు నల్లపాటి రామారావు, జిల్లా అధ్యక్షులు షేక్ మస్తాన్‌వలి, కేఎన్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.కృష్ణ, ఎంసీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు అబ్రహం లింకన్, జిల్లా అధ్యక్షులు ఒర్సు కృష్ణ, పౌరహక్కుల సంఘం జిల్లా నాయకులు వినుకొండ పేరయ్య, శిఖనం చిన్న, పీకేఎస్ జిలాన్ల నాయకులు కంబాల ఏడుకొండలు, గిరిజన సంగం రాష్ట్ర నాయ కులు వి.కోటనాయక్, సామాజిక కార్య కర్తలు, షేక్ గఫూర్, అరుణ, పీడీఎం నాయకులు జి.రామ కృష్ణ, బీసీ సంఘం నాయకులు బాదుగున్నల శ్రీనివాసరావు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

**వినుకొండ, అక్టోబర్21,ప్రభాతవార్త:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఫిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించుకోవడం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవచ్చని జిల్లా అధ్యక్షులు పి. ప్రేమ్‌కుమార్ అన్నారు. సోమవారం స్థానిక కార్యాలయం నందు జిల్లా కార్యదర్శి ఎం. రవిబాబు అధ్యక్షతన ఐదు మండలాల కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిడిఎఫ్ కార్యకర్తలు చురుగ్గా పని చేసి అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీఐటియు జిల్లా అధ్యక్షులు హనుమంతరెడ్డి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్, యూనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం

## -మండల వ్యవసాయాధికారి షేక్ సుగుణాబేగం



**నూజెండ్ల, అక్టోబర్21,ప్రభాతవార్త:** మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు మండల వ్యవసాయాధికారి షేక్ సుగుణాబేగం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా బ్రోయోడయోలిస్ మందును వంద శాతం రాయితీపై సరఫరా చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

# మినీ గోకులాలు నిర్మించి లబ్ది పొందాలి

**రేపల్లె(నిజాంపట్నం), అక్టోబరు 21, ప్రభాతవార్త :** పాడి పశుపోషకులకు మంజూరైన మినీ గోకులాల షెడ్డులను నిర్మించి ప్రతి ఒక్కరూ లబ్ది పొందాలని మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. సోమవారం రేపల్లె మార్కెట్‌యార్డులో మినీ గోకులాలు మంజూరైన పాడిపశుపోషకుల అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రతి ఒక్కరూ మినీ గోకులాల షెడ్డులు తప్పక నిర్మించాలన్నారు. నిబంధనల ప్రకారం షెడ్డు నిర్మాణం జరగాలన్నారు. నాణ్యతా విషయంలో రాజీ పడవద్ద న్నారు. డిసెంబరులోపు మంజూరైన అన్ని మినీ గోకులాల



షెడ్డుల నిర్మాణం జరిగేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా మినీ గోకులాల మంజూరు పత్రాలను అనగాని శివప్రసాద్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకుడు డాక్టర్ బెల్లంకొండ నాంచారయ్య, రేపల్లె మండల డాక్టర్ ప్రవీణ్, కూచినపూడి డాక్టర్ హేమప్రియ, నగరం మండల డాక్టర్ కరీముల్లా, గుత్తావారిపాలెం డాక్టర్ రోషన్, పెదపల్లి డాక్టర్ జ్యోత్స్న, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాయితీపై విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**దుర్గి, అక్టోబరు 21 ప్రభాతవార్త:** మండలంలోని ఓబులేశునిపల్లె గ్రామంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు యేచూరి సునీతసాయి శంకర్ చేతుల మీదుగా సబ్సిడీపై రబీ శనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి వై.అమీర్‌రెడ్డి మాట్లాడుతూ రాయితీపై విత్తనాలను 25శాతం సబ్సిడీతో రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఆర్.కల్యాణ్‌నాయక్, గ్రామ నాయకులు వున్నం మహేష్, అలవాల శ్రీనివాసరావు, మునగోటి పార్వతయ్య, ప్రత్తిపాటి శివరామకృష్ణ, వున్నం రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.



# 23న ఎలుకల నిర్మూలనకు మందు పంపిణీ : ఏఓ లోకేశ్వరి

**అమృతలూరు, అక్టోబర్ 21, ప్రభాత వార్త:** సామూహిక ఎలుకల నిర్మూలనలో భాగంగా వరి పంటలో ఎలుకల నిర్మూలనకు ఈ నెల 23వ తేది మండల పరిధిలోని అన్ని రైతు సేవా కేంద్రల్లో, పంచాయతీ కార్యాలయాల వద్ద బ్రోమోడయాలిన్ 0.25శాతం మందు విషపు ఎరను (నుకలు ప్లస్ నూనె కలిపి) రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని ఏఓ వి.లోకేశ్వరి తెలిపారు. రైతులు ఆయా గ్రామాల్లో విషపు ఎరను తీసుకొని పొలం గట్లు మీద ఎలుక బొరియలు వద్ద అదే రోజు అందరూ రైతులు మందును ఉపయోగించి ఎలుకలను నిర్మూలించుకొని పంటను కాపాడుకోవాలని కోరారు.



# ఆధార్ నమోదుకు ప్రత్యేక కేంద్రాలు

**వెల్దుర్తి, అక్టోబరు 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గిరిజన తండాల్లో నివసిస్తున్న ప్రజలకు ఇప్పటి వరకు ఆధార్ కార్డులు లేకపోవడంతో ఎంపీడీఓ ప్రసాదరావు, ఇన్‌ఛార్జి తహశీల్దారు బాషాలు ప్రత్యేక చొరవ తీసుకొని ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ నెల 22వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఆధార్ నమోదు కానివారు నిర్దేశించిన కేంద్రాలలో నమోదు చేసుకోవాలని కోరారు. 22, 23 తేదీల్లో కేపీ గూడెం సచివాలయం, ఎ ంపీయూపీ పాఠశాలలో, వెల్దుర్తి సచివాలయంలో 24, 25తేదీల్లో గొట్టిపాళ్ల, గంగలకుంటలో, 23, 24 తేదీల్లో వెల్దుర్తి, గుండ్లపాడు, శిరిగిరిపాడు సచివాలయాల్లో ఆధార్ నమోదు ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

MN 7 PAGE-GNTv:MN 7 PAGE-GNTv 01/01/01 9:09 AM Page 1



# పోలీసు అమరవీరులకు ఘన నివాళి

నరసరావుపేట, అక్టోబరు 21 ప్రభాతవార్త : పల్నాడు జిల్లాలో అమరులైన పలువురు పోలీస్ అధికారులకు సోమవారం జిల్లా కలెక్టర్ పి అరుణ్‌బాబు, ఎస్‌పి కె శ్రీనివాసరావులతో పాటు ఎమ్మెల్యేలు డాక్టర్ చదలవాడ అరవిందబాబు, ప్రత్తిపాటి పుల్లారావు, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌లు ఘనంగా నివాళి తెలిపారు. కార్యక్రమానికి ఎస్‌పి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. పోలీస్‌ల పరేడ్ అనంతరం అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ అమర వీరుల స్థూపానికి ఘన నివాళి తెలిపారు. కలెక్టర్, ఎస్‌పిలు మాట్లాడుతూ సమాజానికి పోలీస్ అమరులుచేసిన త్యాగాలు వెలకట్టలేనివన్నారు. పోలీస్ వ్యవస్థ లేని సమాజాన్ని మనం ఊహించలేమన్నారు. సంఘ విద్రోహశక్తులు ఆగడాలకు అడ్డుఉండదని, నిరంతరం ప్రజల ధన మాన ప్రాణాలను పోలీస్‌లు రక్షిస్తున్నారని పేర్కొన్నారు. సంఘవిద్రోహ శక్తులతో జరిగే పోరాటంలో ఎందరో తమ ప్రాణాలను కోల్పుతున్నారని అవేదన వ్యక్తం చేసారు. 1959లో అక్టోబర్21న భారత సైన్యం లధక్‌లో



పోలీస్ అమరవీరులకు నివాళి తెలుపుతున్న జిల్లా కలెక్టర్,ఎస్‌పి, ఎమ్మెల్యేలు

చైనా దురాక్రమణను అడ్డుకోవటంలో డిఎస్‌పి కరమ్‌సింగ్ ఆధ్వర్యంలోని సైనికులు గొప్ప పోరాటం చేసారని గుర్తు చేసారు. ఈ సమయంలో 10మంది సైనికులు వీరమరణం పొందారని తెలిపారు. ప్రతి ఏడాది వీరమరణం పొందిన పోలీస్ కుటుంబసభ్యులను పిలిచి వారిని సన్మానించు కోవటం, వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారించటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి అరుణ్‌బాబు, ఎస్‌పి కె శ్రీనివాసరావులు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్నా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, ప్రత్తిపాటి పుల్లారావు, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌లు మాట్లాడుతూ సరిహద్దుల్లో సైనికులు సమాజంలో పోలీస్‌లు నిరంతరం చేసే కృషి వలన ప్రజలకు రక్షణ ఉంటుందన్నారు. వారి ప్రాణత్యాగాలు వెలకట్టలేనివిగా తెలిపారు. వారికి ఎల్లవుడూ అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే, అదనపు ఎస్పీ జే.వి.సంతోష్, డిఎస్పీలు కె.నాగేశ్వరరావు, ఎం.హనుమంతరావు, సి.ఐ,లు, ఎస్.ఐ.లు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికే ప్రజాదర్బార్



బాపట్ల, అక్టోబర్21,ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కార వేదికే ప్రజాదర్బార్ అని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో బాధితుల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించడం లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూవివాదాలు, కుటంబ కలహాలు, ఆర్థిక లావాదేవిలలో మోసాలు వంటి పలు సమస్యలపై ఫిర్యాదులు ఎక్కువగా అందుతున్నాయని తక్షణమే వాటిని పరిష్కరించే దిశగా క్షేత్ర స్థాయిలో పోలీసు సిబ్బంది పనిచేయాలన్నారు. సమస్యలను నిర్ధిష్ట గడువులోగా పరిష్కరించకపోతే అటువంటి సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవటానికి వెనుకాడమని హెచ్చరించారు. కార్యక్రమంలో చీరాల డిఎస్పీ పి జగదీష్ నాయక్, సిఐ శ్రీనివాసులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బండారుపల్లి విశ్వేశ్వరరావుకు మాతృ వియోగం

నరసరావుపేట టౌన్, అక్టోబరు 21 ప్రభాతవార్త : శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు



సోమవారం నియోజకవర్గంలో పర్యటించారు. తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షులు బండారుపల్లి విశ్వేశ్వరరావు మాతృమూర్తి కనుమూశారు. సమాచారం తెలుసుకొని మండలంలోని దొండపాడు గ్రామానికి ఎమ్మెల్యే వెళ్ళారు. విశ్వేశ్వరరావు మాతృమూర్తికి నివాళులర్పించారు. ఆమె మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి కుటుంబానికి అండగా నిలుస్తామని, భగవంతుడు వారికి మనశ్శాంతిని కలుగజేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు ఉన్నారు.

## రేషన్‌డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు : ప్రజాదర్బార్‌లో ప్రత్తిపాటి

నాదెండ్ల, అక్టోబర్ 21, ప్రభాతవార్త: నియోజకవర్గ పరిధిలో రేషన్‌డీలర్లు ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మాజీమంత్రి, స్దానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు హెచ్చరించారు. కొన్ని చోట్ల



రేషన్ బియ్యానికి బదులు డబ్బులు ఇస్తున్నారని, రేషన్ ఇవ్వడంలేదని తన దృష్టికి వచ్చిందని అలాంటి వారిని సస్పెండ్ చేయడం జరుగుతుందన్నారు. సోమవారం నాదెండ్ల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజలనుంచి అర్జీలు స్వీకరించారు. మండలంలోని పలు గ్రామాలనుంచి తరలివచ్చిన ప్రజల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెలే ప్రత్తిపాటి వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. తొలుత గ్రామంలో పలు అభివృద్ది పనులకు శంకుస్దాపన చేశారు. రూ50లక్షల వ్యయంతో సిసి రహ దారులు, సిసి కాలువల నిర్మాణానికి భూమిపూజ చేసి శిలాఫలకాలు ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ రేషన్ సరుకులు సక్రమంగా అందించాలని అన్నారు. పప్పులు, నూనెలు సహ ఏదీ పక్కదారి పట్టకుండా సక్రమంగా అమలు చేయాల్సిన భాధ్యత రేషన్ డీలర్లు, అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలమేరకు కూటమి ప్రభుత్వంలో ప్రతివారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని, ఈ వారం గత ప్రభుత్వంలో చేసిన సర్వేలపై ఎక్కువ పిర్యాదులు వచ్చాయన్నారు. రైతులు తమకు రీ సర్వే చేయించమని కోరుతున్నారని, ఎక్కువ మందికి 10నుంచి 40 సెంట్లువరకు భూమి తగ్గిందని వారంతా తన దృష్టికి తీసుకువచ్చారని వివరించారు. ఆ తప్పులన్నింటిని సరిచేయమని అధికారులను ఎమ్మెల్యే అదేశించారు. కొత్త ఫించన్లు, రేషన్ కార్డులు జనవరిలో అందచేస్తా మన్నారు. అలాగే ఆదాయం నష్టపోతున్నా చంద్ర బాబు ఉచితంగా ఇసుక అందిస్తున్నారన్నారు. ఇకపై ఎక్కడ ఇసుక ఉన్నా నేరుగా ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో తీసుకువెళ్ల వచ్చునని తెలిపారు. ఇసుక తరలింపుపై ఎలాంటి పరిమితులు లేవన్నారు. ఎవరైనా ఆసుపత్రులకు వెళ్లినా ఖర్చుపెట్టి ఉంటే వారందరికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రీఫండ్ కనీసం 50శాతం వచ్చేవిధంగా చూస్తానని ప్రత్తిపాటి వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎవి రమణ, మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివ రావు, గట్టినేని రమేష్, గుర్రం నాగపూర్ణ చంద్రరావు, వలేటి హిమవంతరావు, జనసేన సమన్వయకర్త తోట రాజారమేష్, యంపిపి తలతోటి రాణి, చిలకలూరిపేట మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, నాదెండ్ల సర్పంచ్ మోగిలి నాగలక్ష్మీ, మండల స్దాయి అధికారులు, మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను ఆయా శాఖల సిబ్బంది పరిష్కరించాలి : ఆర్డీఓ

రేపల్లె(నిజాంపట్నం), అక్టోబరు 21, ప్రభాతవార్త : స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరమే పరిష్కరించాలని ఆర్‌డిఓ రామలక్ష్మీ కోరారు. సోమవారం స్థానిక ఆర్‌డిఓ



కార్యాలయంలో స్పందన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో అందజేశారు. స్పందనకు 6 అర్జీలు వచ్చాయని వాటిని ఆయా శాఖలకు పంపి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**రీసర్వే చేసిన గ్రామాలలో గ్రామ సభలు :** జగనన్న భూ హక్కు-భూ సంర క్షణ పథకంలో భాగంగా రీ సర్వే చేసిన గ్రామాలలో మరలా పూర్తి స్థాయిలో గ్రామ సభలను నిర్వహిస్తున్నామని ఆర్‌డిఓ రామలక్ష్మీ తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఎమైనా అభ్యంతరాలు ఉంటే గ్రామ సభలలో తెలియజేయాలని కోరారు. ఈనెల 22న నగరం మండలం పెద్దవరంలో, వేమూరు మండలం పులిచింతలపాలెంలో, చుండూరు మండలంలో పెదగాదెలవర్రు, రేపల్లె మండలంలో కారుమూరులో గ్రామసభలు జరుగుతాయన్నారు. 23న వేమూరు మండలం పోతుమర్రులో, అమృతలూరు మండలంలోని యలవర్రులో, కొల్లూరు మండలం బొద్దులూరిపాడులో, చెరుకుపల్లి మండలంలో పొన్నపల్లిలలో, 24న నగరం మండలం నగరంలో, వేమూరు మండలం బలిజేపల్లిలో, భట్టిప్రోలు మండలం గొరిగపూడిలో, అమృతలూరు మండలం బోడపాడులో, చుండూరు మండలంలో పెనుగుదురుపాడులో, రేపల్లె మండలం పరిశపాడులో, 25న కొల్లూరు మండలం దోనేపూడిలో, 26న నగరం మడలం పమిడిమర్రులో, చుండూరు మండలం తొట్టెంపూడిలో, రేపల్లె మండలం అరవపల్లిలో, 29న నగరం మండలం పూడివాడలో, భట్టిప్రోలు మండలం కోనేటిపురంలో, చుండూరు మండలం చుండూరులో, నవంబరు 2న భట్టిప్రోలు మండలం పల్లెకూనలో, 4న నిజాంపట్నం మండలం పల్లపట్లలో గ్రామసభలు జరుగుతాయన్నారు.

## కలెక్టర్‌కు గుంటగార్లపాడు నివాసితుల వినతి

నకరికల్లు, అక్టోబరు 21 ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సోమవారం గుంటగార్లపాడుకు చెందిన పలువురు వినతిపత్రం అందజేశారు. గుంటగార్లపాడు గ్రామానికి సంబంధించి సర్వే నెంబర్ 110/3 ఏడుకొండలనగర్‌లో 2011లో స్థలం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. నరసరావుపేట రిజిస్ట్రార్ కార్యాలయంలో సంపూర్ణ హక్కులతో సదరు స్థలాన్ని రిజిష్టర్ సైతం చేయించుకున్నామన్నారు. అయితే 2020 సంవత్సరంలో సర్వే నెంబర్ 110లో కొంత దేవాదాయశాఖ భూమి, మరికొంత ప్రైవేట్ భూమికి సంబంధించి వివాదం రావడంతో అక్కడి స్థలాలను రిజిష్టర్ కార్యాలయంలో బ్లాక్ లిస్టులో పెట్టారని తెలిపారు. ప్రభుత్వం రీ సర్వే చేసిన సమయంలో తమకు ప్రైవేట్ భూమిగా గుర్తించారని, అయినప్పటికీ రిజిస్ట్రర్‌లు కావడం లేదన్నారు. తమ లాంటి బాధితులు కుటుంబాలు ఆర్థికంగా తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కొంటున్నారని, సమస్యను పరిష్కరించాలని బాధితులు కోరారు.

## జెఎన్‌టియు బ్యాడ్మింటన్ పోటీలలో ఎన్‌ఈసి విద్యార్థుల ప్రతిభ

నకరికల్లు, అక్టోబరు 21 ప్రభాతవార్త : జెఎన్‌టియు బ్యాడ్మింటన్ పోటీలలో ఎన్‌ఈసి విద్యార్థులు మంచి ప్రతిభ చూపారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఈ నెల 19,20 తేదీలలో నిర్వహించిన అంతర్ కళాశాలల బ్యాడ్మింటన్ పోటీలలో పురుషుల విభాగంలో మొదటి స్థానాన్ని ఎన్‌ఈసి విద్యార్థులు కైవసం చేసుకున్నారు. కళాశాల ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, సెక్రటరీ మిట్టపల్లి రమేష్, వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి వరుసగా రెండవ సారి సెంట్రల్ జోన్ బ్యాడ్మింటన్‌లో విజేతగా నిలిచారని తెలిపారు. ఇంజనీరింగ్ విద్యార్థులు ఎస్.ధనుష్, నాగేంద్ర, బాలసతీష్, ఆర్.ఆదిత్యచరణ్ విజేతలుగా నిలిచినవారిలో ఉన్నారన్నారు. ఎన్‌ఈసి కళాశాలలో చదువుతో పాటు ఆటలకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని ఛైర్మన్ మిట్టపల్లి కోటేశ్వరరావు తెలియజేశారు. విద్యార్థుల అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.సునీల్, అధ్యాపకులు ఎల్.కృష్ణారెడ్డి, ఆంజనేయులు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్సీ మర్రి



చిలకలూరిపేటటౌన్, అక్టోబర్21,ప్రభాతవార్త: పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో వినాయక ట్రస్ట్‌వారి ఆధ్వర్యంలో మోపిదేవి దేవస్ధాన ఆర్చకులచే మోపిదేవి దేవస్ధాన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఉత్సవ మూర్తులకు కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ట్రస్ట్ సభ్యులు మర్రి రాజశేఖర్‌ను సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు.

## పట్టణ పోలీస్ స్టేషన్‌లో పోలీస్ అమరవీరుల దినోత్సవం



చిలకలూరిపేట, అక్టోబర్21,ప్రభాతవార్త: పట్టణ పోలీస్ స్టేషన్‌లో సోమవారం పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా గతంలో చిలకలూరిపేట పోలీస్ స్టేషన్‌పై నక్సలైట్ల దాడి సందర్బంగా అమరులైన సిఐ ప్రసాద్, పోలీసుల చిత్రపటాలకు పట్టణ సిఐ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐలు చెన్నకేశవులు, రహంతుల్లా, ఎఎస్ఐలు ప్రసాద్ నాయక్, సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించారు.

## ప్రజల కోసం చేతిపంపుల ఏర్పాటు



నిజాంపట్నం, అక్టోబరు 21, ప్రభాతవార్త : ప్రజలు నీటి కష్టాలు పడకుండా ఉండేందుకు చేతి పంపులు ఏర్పాటు చేశామని అడవులదీవి సర్పంచ్ శొంఠి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండలంలోని అడవులదీవి శివారు మేకవారిపాలెంలో ప్రజల కోసం చేతిపంపులు వేయించారు. వాటిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నానన్నారు.

## వరి, కంది పంట పొలాలను పరిశీలించిన విదేశీయుల బృందం

బెల్లంకొండ, అక్టోబర్ 21 ప్రభాతవార్త : మండలంలోని బెల్లంకొండ, నాగిరెడ్డిపాలెం గ్రామాలలో ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేస్తున్న వరి, కంది పొలాలను సోమవారం విదేశీయుల బృందం పరిశీలించింది. హిడన్ బర్గ్ యూనివర్శిటీ నుండి వచ్చిన హిసాని హెడ్లిస్టన్ ఆధ్వర్యంలో విదేశీ బృందం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె.అమలకుమారి, రీసోర్స్ పర్సన్



ఉదయ్ కార్యక్రమంలో పాల్గొని వివరాలు తెలిపారు. బెల్లంకొండ రైతు సేవా కేంద్రం వద్ద ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన తొమ్మిది సార్వత్రిక సూత్రాలను విదేశీ బృందానికి తెలిపారు. గణ జీవామృతం అన్ని రకాల కషాయాలు రైతులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. కంది పంటలో ఐదు నుండి పది రకాల అంతర్ పంటలు వేసుకొని రైతులు అధిక ఆదాయాన్ని పొందవచ్చన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డిపిఎం ప్రేమ్‌రాజు, హజరబి, పవన్, అప్పల్‌రాజు, సైదయ్య, మహిళలు పాల్గొన్నారు.

## దీపావళి క్రాకర్స్ స్టాల్స్‌కు విధిగా లైసెన్సులు తీసుకోవాలి : కె.వేణుగోపాలరావు

తెనాలి, అక్టోబరు 21 (ప్రభాతవార్త) : దీపావళి పండుగకు క్రాకర్స్ స్టాల్స్ నిర్వహించాలనుకునే వారు విధిగా లైసెన్సులు తీసుకోవాలని, నిబంధనలకు లోబడి నిర్ధేశించిన ప్రదేశంలోనే స్టాల్స్ నిర్వహించాలని మండల తహశీల్దార్ కె.వేణుగోపాలరావు పేర్కొన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సంజన సింహ సూచనల మేరకు సోమవారం వివిధ మండలాల, వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశానికి కె.వేణుగోపాలరావు అధ్యక్షత వహించారు. ఆయా మండలాల అధికారులు క్రాకర్స్ స్టాల్స్, లైసెన్సుల మంజూరు నిర్వహణ అంశాలపై వారి అభిప్రాయాలను వెల్లడించారు. అనంతరం తహశీల్దార్ వేణుగోపారావు మీడియాతో మాట్లాడుతూ క్రాకర్ స్టాల్స్ నిర్వహణ ఏర్పాట్లపై సబ్ కలెక్టర్ సూచనల మేరకు సమావేశం



నిర్వహించినట్లు తెలిపారు. ప్రధానంగా క్రాకర్స్ స్టాల్స్ ఏర్పాటు చేయాలనుకునే వారు ఈనెల 26లోగా దరఖాస్తులు సమర్పించి సకాలంలో లైసెన్సులు పొందాలని సూచించారు. పట్టణంలో క్రాకర్స్ స్టాల్స్ ఏర్పాటు విషయంలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాల్సిన అంశాలను వివరించారు. క్రాకర్స్ విక్రయదారులు హోల్‌సేల్స్‌గా, రిటైల్ గాను వ్యాపారాలు చేసేవారు తోపుడు బండ్లపై క్రాకర్స్ విక్రయాలను ప్రోత్సహించురాదన్నారు. నిర్ధేశించిన ప్రదేశంలోనే క్రాకర్స్ విక్రయాలు జరుగుతాయని అన్నారు. మున్సిపల్ కమీషనర్ బి.శేషన్న మాట్లాడుతూ దీపావళి పండుగ ప్రాధాన్యత క్రాకర్స్ వెలిగించడంలోనే ఉందన్నారు. వినియోగదారులు నిర్ధేశించిన ప్రదేశంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ వద్ద బాణాసంచా కొనుగోలు చేయాలని అన్నారు. కూరగాయల విక్రయాల వలె తోపుడుబండ్లపై క్రాకర్స్ విక్రయాలు అనుమతించబోమన్నారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ కార్యాలయ ట్రైనీ డిఎస్పీ పి.ఎమ్.ఎన్.భార్గవి, ఏవో జి.కిరణ్మయి, పొన్నూరు మున్సిపల్ కమీషనర్ ఎమ్.రమేష్‌బాబు, ఒన్‌టౌన్ సిఐ మల్లిఖార్జునరావు, అగ్నిమాపక శాఖ, విద్యుత్‌శాఖల, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు వ్యక్తి మృతి



నరసరావుపేట క్రైం, అక్టోబరు 21 ప్రభాతవార్త : మండలంలోని పమిడిమర్రు గ్రామంలో సోమవారం పిడుగుపాటుకు గురి కావటంతో ఒకరుమృతి చెందారు. గ్రామానికి చెందిన గాలం సీతరామయ్య ఈ ప్రమాదంలో కనుమూసారు. వారి కుటుంబ సభ్యులు అధికారులకు తెలిపారు. కాగా సమాచారం తెలుసుకుని మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గ్రామానికి చేరుకుని సీతరామయ్య మృతదేహాన్ని పరిశీలించారు. జరిగిన సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీతరామయ్యకు నివాళి తెలిపారు. ఆయన మృతి పట్ల సంతాపం తెలిపారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసారు. పిడుగులు పడే అవకాశం అధికంగా ఉందని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా గ్రామస్తులను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు.

## రాష్ట్ర స్థాయి హాకీ పురుషుల పోటీలలో హైవెండ్ పాఠశాల క్రీడాకారుల ప్రతిభ

కర్లపాలెం, అక్టోబర్21,ప్రభాతవార్త: రాష్ట్ర స్థాయి హాకీ పురుషుల పోటీలలో హైవెండ్ పాఠశాల క్రీడాకారుల ప్రతిభకనబర్చినట్లు



పాఠశాల డైరెక్టర్ పెద్దమల్లు ఉదయచంద్రరావు తెలిపారు. సోమవారం హాకీ క్రీడాపోటీలలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిట్టు బానుచంద్రరెడ్డి(9వ తరగతి), లుక్కా గణేష్(9వ తరగతి), ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయి హాకీ పోటీలలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైయ్యారన్నారు. అండర్ 17 విభాగంలో నవంబర్ 3నుండి5వ తేది వరకు, అండర్14విభాగంలో నవంబర్ 8నుండి11వ తేది వరకు అనకాపల్లిలో రాష్ట్ర స్థాయిలో జరగనున్న హాకీ క్రీడాపోటీలలో పాల్గొంటారన్నారు. క్రీడాకారులను అభినందించినవారిలో పెద్దమల్లు చాంధిని, బి సాయి మహెంద్ర, ఇన్‌ఛార్జ్ ఎస్ లక్ష్మీప్రసన్న, పివి శివగోపి రాజు తదితరులు అభినందించారు.

## స్కౌట్ ద్వారా సమాజసేవ, దేశభక్తి లభిస్తుంది

కొల్లిపర, అక్టోబరు 21 (ప్రభాతవార్త) : స్కౌట్ ద్వారా సమాజసేవ, దేశభక్తి లభిస్తుందని సృజనాసేవా సమితి అధ్యక్షులు పి.గోపాలకృష్ణమూర్తి సోమవారం మండల పరిధిలోని అన్నవరం లంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను స్కౌట్ విద్యార్థులకు యూనిఫారం అందజేశారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచి సేవా భావాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో



చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. టి.నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ తోడేటి రాజేశ్వరి, స్కౌట్ ఉపాధ్యాయులు కిరణ్, గ్రామ పెద్దలు ఎం.రవిబాబు, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్వర్ కళాశాలలో డ్రోన్ వర్క్‌షాప్

నరసరావుపేట, అక్టోబరు 21 ప్రభాతవార్త : ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో పల్నాడు జిల్లాలోనే మొదటిసారిగా డ్రోన్ వర్క్‌షాప్‌ను



సోమవారం నిర్వహించారు. ఇండియన్ డ్రోన్ అకాడమీ కార్యక్రమంలో పాల్గొన్నట్లు కళాశాల కార్యదర్శి కరీమ్, డైరెక్టర్ షరీఫ్‌లు తెలియజేశారు. ఇండియన్ డ్రోన్ అకాడమీ ఎం.డి. వంశీకృష్ణ, సిఈవో శ్రీదేవ్‌ఆర్, సందీప్, శ్రీనివాస్, రామకృష్ణ, శివలోకం పాల్గొని మాట్లాడారు. సాంకేతిక రంగంలో డ్రోన్లతో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. వ్యవసాయ రంగంలోనూ డ్రోన్లు వినియోగిస్తున్నారని తెలియజేశారు. కళాశాల కార్యదర్శి కరీమ్, డైరెక్టర్ షరీఫ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్.నజీమా మాట్లాడుతూ తమ విద్యార్థులకు డ్రోన్లపై అవగాహన కల్పించామన్నారు. డ్రోన్ టెక్నాలజీ అంటే ఏమిటి, సేఫ్టీ డ్రోన్ ఫ్లైట్ డెమో, ఇండస్ట్రీ అప్లికేషన్స్, డ్రోన్ ఫోటోగ్రఫీ, ఉద్యోగ అవకాశాల గురించి వర్క్‌షాప్‌లో తెలియజేశామన్నారు. అటవీ ప్రాంతంలోనూ, రహదారుల నిర్మాణంలోనూ మంటలను నీటి ద్వారా ఆర్పేందుకు వరద నష్టాలను అంచనా వేయడం డ్రోన్లతో నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి: ఎస్ఐ

కర్లపాలెం, అక్టోబర్21,ప్రభాతవార్త: బైకుపై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించాలని కర్లపాలెం ఎస్ఐ రవీంధర్ తెలిపారు. సోమవారం వాహనదారులకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు వేగాన్ని నియంత్రించుకుంటూ సురక్షితంగా వాహనాలపై ప్రయాణించాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వటం వలన కలిగే ఇబ్బందులను తల్లిదండ్రులకు తెలియజేశారు. ప్రతి



వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, వాహన ధృవీకరణ పత్రాలు వెంటన వుంచుకోవాలని సూచించారు. వాహనదారులు సురక్షితంగా ఇంటికి చేరాలంటే హెల్మెట్ ధరించాలని కారు సీటు బెల్టు ధరించాలని అన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బందితోపాటు వాహనదారులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

పొన్నూరు, అక్టోబరు 21,ప్రభాతవార్త: మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో సోమవారం శ్రీశ్రీశ్రీ రేణుకా మాత పోతురాజు స్వామివార్ల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాన్ని



అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తొలుత విగ్రహ ప్రతిష్ఠకు అవసరమైన పూజాధికార్యక్రమాలను రుత్విక్కులు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గ్రామ దేవతలుండి గ్రామాన్ని కాపాడుతూ పాడి పంటలను సకాలంలో, పుష్కలంగా అందజేస్తూ ఆశీస్సులు అందిస్తుంటా రన్నారు. అలాంటి గ్రామ దేవతలను ప్రతి ఒక్కరూ పూజి వారి ఆశీస్సులు పొందాల న్నారు. గ్రామంలో ఏదైనా మంచి ప్రారంభించే ముందుకు గ్రామ దేవతకు తొలుత పూజించడం పూర్వకాలం నుంచి వస్తున్న ఆచారం అన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది. మురళీకృష్ణ స్వయంగా పాల్గొని అన్న ప్రసాదాన్ని భక్తులు వడ్డించారు. పలువురు నాయకులు మురళీకృష్ణను సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో సర్పంచి జాలాది యానాది రావు, మాజీ సర్పంచి లంకపోతు పిచ్చిరెడ్డి, అక్కిరెడ్డి, మోహనరావు తదితరులున్నారు.

## నకరికల్లులో సామూహిక ఎలుకల నిర్మూలన

### -వ్యవసాయ అధికారి కె.దేవదాసు

నకరికల్లు, అక్టోబరు 21 ప్రభాతవార్త : నకరికల్లు మండలంలో 15 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారని వ్యవసాయ అధికారి కె.దేవదాసు అన్నారు. సోమవారం మండల వ్యాప్తంగా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో వరిలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం తరపున 67 కేజీల గోమోడయోలిన్ మందును ఉచితంగా రైతులకు అందించారు. ఎలుకల వలన వరిపంటలో 10 నుండి 40 శాతం వరకు నష్టం వాటిల్లుతుందన్నారు. విషపు ఎర ఏ విధంగా తయారు చేసుకోవచ్చో అధికారులు తెలిపారు. రైతు సేవ కేంద్రాలలోనూ రైతులకు ఉచితంగా ఎరను అందిస్తున్నామని, ఎలుకల బొరియల్లో 10 గ్రాముల చొప్పున వేసి పూడ్చి వేయాలని ఏవో కె.దేవదాస్ సూచించారు.

## ఉపాధ్యాయులకు మూడు రోజుల రీజనల్ వర్క్‌షాపు

నకరికల్లు, అక్టోబరు 21 ప్రభాతవార్త : ఉపాధ్యాయులకు మూడు రోజుల రీజనల్ వర్క్‌షాపును సోమవారం నిర్వహించారు. జిల్లా విద్యాశాఖధికారి ఎస్ రాజశేఖర్ వివరాలు తెలిపారు. నాదెండ్ల మండలంలోని చిరుమామిళ్ళ ఏపి ఆదర్శ పాఠశాలలో 21వ తేది నుండి ప్రారంభమైన వర్క్‌షాపు 23వ తేది వరకు నిర్వహిస్తున్నారు. ఎంఈవో కృష్ణారెడ్డి, గ్రామ పెద్దలు నడికట్లు రామిరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్, పాఠశాల హెచ్‌ఎం ఝాన్సీరాణి, స్టేట్ రిసోర్స్ పర్సన్ హేమ, రమేష్ పాల్గొని మాట్లాడారు. ల్యాబ్‌లు బలోపేతం చేసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులకు ఉందన్నారు. జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ మాట్లాడుతూ ఆవిష్కరణలలో భారత్ ఎంతో పురోగతి సాధించిటం జరిగిందన్నారు.

# బోరుగడ్డ అనిల్,నందిగాం సురేష్‌లపై ఎస్పీకి ఫిర్యాదుచేసిన బిజేపి యువమోర్చా మాజీ జాతీయ కార్యదర్శి పనతల

**గుంటూరు క్రైమ్, అక్టోబర్ 21,ప్రభాతవార్త :** వైసీపీ అనుచరుడు బోరుగడ్డ అనిల్‌కుమార్‌పై బిజేపి యువమోర్చా మాజీ కార్యదర్శి పి.సురేష్ గతంలో అమరావతి రైతుల ఉద్యమానికి వెళ్ళి వస్తున్న ప్రస్తుత ఆరోగ్య శాఖమంత్రి,బిజేపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్ యాదవ్‌పై దాడికి పాల్పడిన సంఘటనలో బోరుగడ్డ అనిల్‌కుమార్ అనే వ్యక్తి ఆరోగ్యశాఖమంత్రికి ఫోన్‌చేసి చంపుతానని బెదిరించారనే ఆరోపణలపై సోమవారం ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ కి ఫిర్యాదు చేశారు.అదేవిధంగా బోరుగడ్డ అనిల్,నందిగం సురేష్ అనుచరులు సత్యకుమార్‌పై అసభ్యకరమైన మాటలతో అమరావతి రైతులకు మద్దతు ఇస్తావా అంటూ ఇనుపరాడ్లు,రాళ్ళతో దాడిచేసి సత్యకుమార్ కారును ధ్వంసం చేసి వైసీపి నినాదాలతో దాడులకు దిగారు.తుళ్ళూరు పోలీస్‌స్టేషంలో ఫిర్యాదు చేయడానికి వెళితే కేసు నమోదు చేయని పరిస్థితి నాటి వైసీపీ ప్రభుత్వ హాయాంలో జరిగిన సంగతి గుర్తుచేశారు.ఇప్పటికైన పోలీసులు చర్యలు తీసుకోకపోతే డిజిపికి సైతం ఫిర్యాదుచేస్తామని



స్పష్టంచేశారు.సత్యకుమార్ యాదవ్ పై హత్యాయత్నానికి పాల్పడిన బోరుగడ్డ అనిల్ వారి అనుచరులపై ఐపిసీ సెక్షన్ 506,307,141,425లపై కేసు పెట్టాలని ఎస్పీకి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. బోరుగడ్డ లాంటి సంఘ విద్రోహశక్తులు దళితకార్డు ముసుగులో ఇతర పార్టీల నాయకులపైన బిజేపి జాతీయ కార్యదర్శి ప్రస్తుత ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ పైన మరియు కుటుంబ సభ్యులపైన మాట్లాడినటువంటి భాష మాకు చేతకాక కాదు భారతీయ జనతా పార్టీలో ఆ సాంప్రదాయం మాకు నేర్పలేదన్నారు.ఈరోజు బోరుగడ్డ అనిల్ చేత మాట్లాడిన, మాట్లాడించిన జగన్మోహనరెడ్డి దైర్యం ఉంటే బోరుగడ్డ అనిల్ ను పరామర్శించగలడా బోరుగడ్డ పై శాశ్వతంగా రౌడీషీట్ ఓపెన్ చేయాలన్నారు.ఈ రోజు దళిత ముసుగులో ఇలాంటి వారిని అడ్డుపెట్టుకొని రాజకీయం చేసే జగన్మోహనరెడ్డి,సజ్జల రామకృష్ణారెడ్డిలను రాజకీయం నుంచి బహిష్కరించాలని సురేష్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా గుంటూరు జిల్లా ఎ స్పీ సతీష్‌కుమార్ పిర్యాదు తీసుకొని పరిశీలించి వారిపై తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట టౌన్, అక్టోబరు 21 ప్రభాతవార్త :** పట్టణంలో పారిశుద్ధ్య పనులను సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పరిశీలించారు. గ్రామంలోని పలు వార్డుల్లో ఆయన పర్యటించారు. బస్టాండ్ ప్రాంతంలో ప్రధాన రహదారులతో పాటు వార్డులోని అంతర్గత వీధులను ఎమ్మెల్యే పరిశీలించారు. జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ సయ్యద్ జిలానీని కలిసి కొద్దిసేపు పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. పారిశుద్ధ్యానికి సంబంధించిన అంశాలతో పాటు పట్టణంలోని అభివృద్ధి కార్యక్రమాల గురించి వారు ముచ్చటించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వాహణలో ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించబోనని హెచ్చరించారు. ఎప్పటికప్పుడు చెత్తను



తొలగించాలన్నారు. ప్రజలు క్లీన్ అండ్ గ్రీన్ సిటీకి సహకరించాలని, రోడ్లపై వ్యర్ధాలను ఇష్టానుసారం చేయవద్దన్నారు. అదే విధంగా డ్రైన్లలో సిల్ట్ తొలగింపు పట్ల పారిశుద్ధ్య కార్మికులు శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సూచించారు.

# నాణేలు అన్నీ చలామణిలో ఉన్నాయి

## -బ్యాంక్ ఇండియా మేనేజర్ మోహనకృష్ణ

**పొన్నూరు, అక్టోబరు 21,ప్రభాతవార్త:** రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన అన్ని రకాల నాణేలు చలామణిలో ఉన్నాయని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని బ్యాంక్ ఇండియా మేనేజర్ మోహనకృష్ణ సూచించారు. స్థానిక బ్యాంకు కార్యాలయం వద్ద సోమవారం రూ.10నాణేలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం రూ.5నోటు, రూ10నోటు, రూ.20నోటు ముద్రణ లేనందున వాటి స్థానంలో నాణేలను వినియోగించాలన్నారు. కొంత మంది వ్యాపారులు రూ.10నాణేమును తీసుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. చలామణిలో లేని నాణేములుకానీ, నోట్లను కానీ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియానే ప్రకటిస్తుందన్నారు. ప్రజలు పుకార్లను, అపోహలను నమ్మవద్దని కోరారు. ఈ సందర్బంగా బ్యాంకు వద్ద అవసరమైన వారికి రూ.10నాణేములను అందజేశారు. రూ.10నాణేములను తీసుకోకుండా ఇబ్బందికి గురిచేస్తు వారిపై రిజర్వుబ్యాంక్ నిబంధనల మేరకు కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అప్రైజర్ షేక్ మహ్మద్ గౌస్, హనుమంతరావు సిబ్బంది ఉన్నారు.



# పట్టభద్రుతలను ఓటరుగా చేర్పించండి: వైకాపా నాయకుడు పూనూరు గౌతమ్‌రెడ్డి

**పొన్నూరు, అక్టోబరు 21,ప్రభాతవార్త:** అర్హత పొందిన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించేందుకు వైకాపా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని వైకాపా నాయకుడు, ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసేందుకుసిద్ధపడుతున్న పూనూరు గౌతమ్‌రెడ్డి కోరారు. స్థానిక వైకాపా కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యకర్తలు, ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని, తద్వారా ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కృషిచేయాలన్నారు.ముందు అర్హులైనవారిని ఓటరుగా నమోదు చేయించడమే మన ముందున్న కర్తవ్యమన్నారు. వైకాపా నాయకులు,




కార్యకర్తలు కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఉన్నటువంటి పట్టభద్రులందరిని ఓటరుగా నమోదు చేయించడంతోపాటు వారు రానున్న ఎన్నికల్లో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకునేవిధంగా చూడాలన్నారు. 2021కి ముందు పట్టభద్రులు అయినవాళ్ళు ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను, సూపర్ సిక్స్‌ను అమలు పరచడంలో పూర్తిగా విఫలమైందన్నారు. మేనిపెస్టోను పూర్తిస్థాయిలో అమలు చేసిన ఘనత ఒక్క వైకాపాకే చెందుతుందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పూనూరు గౌతమ్‌రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. సమావేశంలో ఎంపిపి భవనం పద్మలీల, మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి, వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, ముస్లిం మైనార్టీ నాయకుడు షేక్ నాజర్, మాజీ సర్పంచి లంకపోతుపిచ్చిరెడ్డి తదితరులు మాట్లాడారు.

# మురికిపూడి హైస్కూల్‌కు రూ10వేలు విలువచేసే మొక్కలు, కుండీలు అందించిన ఎన్ఆర్ఐ

**చిలకలూరిపేటరూరల్, అక్టోబర్21,ప్రభాతవార్త:** మండలంలోని మురికిపూడి పాఠశాల పూర్వవిద్యార్ది సోమేపల్లి ప్రసాద్ కుమారుడు ఎన్ఆర్ఐ సోమేపల్లి అనిల్‌కుమార్ మురికిపూడి హైస్కూల్‌కు సోమవారం రూ 10వేలు విలువచేసే మొక్కలు, కుండీలను పాఠశాల పూర్వవిద్యార్దుల సంఘసభ్యులైన కందిమళ్ల నారాయణమూర్తి, భీమినేని స్వాములు, సుంకర కొండలరావుల ద్వారా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దేవరకొండ ధనలక్ష్మీకి అందచేశారు. ఈ సందర్బంగా హెచ్‌యం ధనలక్ష్మీ మాట్లాడుతూ పచ్చని చెట్లను పెంచడం వలనపాఠశాలలో అహ్లాదకరమైన వాతావరణం, స్వచ్ఛమైన గాలిని విద్యార్దిని విద్యార్దులు అనుభవించడానికి అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ కోసం ఒక మొక్కలను పెంచాలని విద్యార్దులను కోరారు. పూర్వవిద్యార్దుల సంఘం నాయకులకు ఈ సందర్బంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్దిని, విద్యార్దులు పాల్గొన్నారు.



# సంగం డెయిరీ సేవలు విస్తరణ : జీఎం కొల్లి వెంకటేశ్వరప్రసాద్

పొన్నూరు, అక్టోబరు 21,ప్రభాతవార్త: సంగం డెయిరీ తమ సేవలను విస్తృతపరిచేందుకు కృతనిశ్చయంతో పనిచేస్తోందని సంగం డెయిరీ జనరల్ మేనేజర్ కొల్లి వెంకటేశ్వర ప్రసాద్ అన్నారు. తెలంగాణా రాష్ట్రంలో మూడు పాల శీతలీకరణ కేంద్రాల(బల్క్ మిల్క్ కూలర్ సెంటర్స్)ను ప్రారంభించినట్లు తెలిపారు. సంగం డెయిరీ వ్యాపార కార్యకలాపాలు తెలంగాణా రాష్టానికి విస్తరించే లక్ష్యంతో నల్గొండ జిల్లా, మిర్యాలగూడ మండలం, శ్రీనివాసనగర్ గ్రామంలో లక్షన్నర లీటర్ల సామర్ధ్యంతో అత్యాధునికమైన యంత్ర సామగ్రితో కూడిన డెయిరీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ డెయిరీ ప్లాంట్‌కు అనుబంధంగా తెలంగాణాలోని కోదాడ, నేరేడుచర్ల, నిడమానూరులలో సంగం డెయిరీ నూతనంగా మూడు పాల శీతలీకరణ కేంద్రాలను సోమవారం ప్రారంభించామన్నారు.భవిష్యత్తులో మూడు లక్షల లీటర్ల సామర్ధ్యంతో విస్తరించే విధంగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. సంగం డెయిరీ అంటే పాడిరైతుల డెయిరీ అని చుట్టుపక్కల రైతులందరూ నాణ్యమైన పాలను పంపించి నాణ్యమైన ధరను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంగం డెయిరీ అధికారులు ఆదినారాయణ, నాగభూషణరావు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో నాలెడ్జ్ స్కిల్స్‌ను పెంపొందించాలి : ప్రొఫెసర్ మైత్రేయీ దత్త

పొన్నూరు, అక్టోబరు 21,ప్రభాతవార్త: విద్యార్థుల్లో నాలెడ్జ్‌తో పాటు స్కిల్స్‌ను పెంపొందించాలని చండీఘర్‌లోని ఎన్ఐటీటీటీఆర్ ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ అండ్ ఎమర్జింగ్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ మైత్రేయీ దత్త అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో అకాడమీ ఫర్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ డీన్ ఏఏఏ డీన్ పీసీఎఫ్, డీన్ ఐక్యఏసీ డిపార్టుమెంట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో అవుట్‌కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ అండ్ అక్రిడిటేషన్ అనే అంశంపై ఐదు రోజులపాటు నిర్వహించనున్న ట్రైనింగ్ ప్రో గ్రామ్‌ను సోమవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మైత్రేయీ దత్త మాట్లాడుతూ ఓబీఈ విధానం ద్వారా విద్యార్థులు సాధించదగ్గ నైపుణ్యాలు, గమ్యాలు ప్రధానంగా పరిగణించబడతాయని చెప్పారు. విద్యార్థుల సాంకేతిక, సామాజిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, వాటిని ఉపయోగించి వారు భవిష్యత్తులో ఎలా నిలదొక్కుకుంటారనే అంశాలను బట్టి వారి విద్యా ప్రయాణం ఉంటుందనేదే ఈ విధానంలోని ప్రత్యేకతని తెలిపారు. వాటి ఆధారంగా విద్యా కార్యక్రమాలు, బోధన పద్ధతులు రూపకల్పన చేస్తామన్నారు. విద్యార్థులు ప్రదర్శించే ప్రాక్టికల్ పనితీరు, అనుభవం ఆధారంగా ర్యాంకులు కాకుండా ఫలితాల ఆధారంగా గుర్తింపు వస్తుందన్నారు.అక్రిడిటేషన్ అనేది విద్యాసంస్థలు, ముఖ్యంగా ఇంజనీరింగ్,టెక్నాలజీ రంగాల్లో, నాణ్యత ప్రమాణాలను పాటిస్తున్నాయో లేదా అని జాగ్రత్తగా పరిశీలించి గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం అధ్యాపకుల సందేహాలను ముఖ్య అతిథి నివృత్తి చేశారు. కార్యక్రమంలో వీసి ప్రొఫెసర్ పి.నాగభూషణ్,ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, డైరెక్టర్లు, అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



# సిఆర్ కళాశాల పాలకవర్గ మాజీ అధ్యక్షులు చుండి సుబ్బారావు విగ్రహానికి నివాళ్ళు

నాదెండ్ల,అక్టోబర్21,ప్రభాతవార్త: మండలంలోని గణపవరం చుండి రంగనాయకుల కళాశాల మాజీ అధ్యక్షులు చుండి సుబ్బారావు 9వ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం కళాశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్బంగా కళాశాలలో ఉన్న ఆయన విగ్రహానికి పాలకవర్గ అధ్యక్షులు చుండి వేణుగోపాల్, కార్యదర్శి చుండి విజయసారధి, వారి మనవడు చుండి రంగనాయకులు పూలమాలలు వేసి నివాళుల అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ చుండి రంగనాయకులు డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాలల అభివృద్దికి చుండి సుబ్బారావు ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మానం శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ చెన్నుపాటి చైతన్య, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీరాజ్యం, లైబ్రేరియన్ నిరంజన్, అధ్యాపక బృందం, విద్యార్దిని, విద్యార్దులు పాల్గొని నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



# అంబేద్కర్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా పెట్టాలి : డాక్టర్ కత్తి పద్మారావు

**పొన్నూరు, అక్టోబరు 21,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను ఆరవ తరగతి నుంచి ఎంఏ వరకు పాఠ్యాంశంగా పొందుపరచాలని అభినవ అంబేద్కర్, కవి, సామాజికవేత్త డాక్టర్ కత్తి పద్మారావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెనాలి మండలం, చినరావూరు గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణకు కత్తి పద్మారావును ఆహ్వానించేందుకు అక్కడి నుండి నాయకులు లుంబినీవనానికి వచ్చి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కత్తి పద్మారావు మాట్లాడుతూ తెనాలిలో తనకు పాటు తాను చేపట్టిన అనేక పోరాటాలలో పాల్గొన్న ఎంతో మంది వీరగాథలు నాలుగో భాగంలో రాయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కత్తి పద్మారావు వారి జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కనపర్తి అబ్రహం మాట్లాడుతూ డాక్టర్ కత్తి పద్మారావు చుండూరు నుండి లక్ష్యం పేట వరకు కులమత బేధాలు లేకుండా మానవ హక్కులకై పోరాడారన్నారు. పోరాటఫలితంగానే 1989ప్రివెన్స్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్టు తీసుకురావడంలో ప్రధానపాత్ర పోషించారన్నారు. కొన్ని వందల విగ్రహాలను ఆవిష్కరించిన కత్తి పద్మారావు డిసెంబర్ ఆరో తేదీన చినరావూరులో విగ్రహావిష్కరణకు అంగీకారాన్ని తెలిపారన్నారు. ఈ సందర్భంగా విగ్రహ కమిటి సభ్యులు కత్తిపద్మారావును సత్కరించారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కట్టా సృజన,మోహనరావు, కె.రాజారత్నం, రవీంద్రబాబు, పీటర్‌పాల్ తదితరులున్నారు.



# 23వతేదిన ఆర్‌టిసి డిపోలో డయల్ యువర్ డియం కార్యక్రమం

**చిలకలూరిపేట, అక్టోబర్21,ప్రభాతవార్త:** చిలకలూరిపేట ఆర్‌టిసి డిపో పరిధిలోని మూడు మండలాలు, పట్టణానికి చెందిన ప్రయాణికులు తమ పరిధిలో ఆర్‌టిసి బస్సుల గురించి సూచనలు, సలహాలను ఈనెల 23వ తేది బుధవారం డయల్ యువర్ డియం ప్రోగ్రాంలో తెలియచేయవచ్చునని డిపో మేనేజర్ ఎస్ రాంబాబు సోమవారం తెలిపారు.సమస్యలు, సలహాలు తెలియచేయవలసిన ఫోన్ నెంబర్ 9959225427కు ఉదయం 11గంటలనుంచి 12 గంటలమధ్య తెలియచేయవలసినదిగా ఆయన కోరారు.

# వీనులవిందు చేసిన అష్టావధానం

**పొన్నూరు, అక్టోబరు 21,ప్రభాతవార్త:** అవధాన మనగా శ్రద్ధగా, ఏకాగ్రతగా ఉండడమని అవధాని నారాయణం బాల సుబ్రహ్మణ్యం అన్నారు. బ్రాహ్మణ మహాసభ ఆధ్వర్యంలో స్థానిక శంకరమఠంలో సోమవారం రాత్రి జరిగిన అష్టావధాన కార్యక్రమం సాహితీప్రియులను విశేషంగా ఆకట్టుకుంది. సాహిత్యాభిలాషులకు వీనుల విందు చేసింది. అవధాన కార్యక్రమానికి స్వర్ణపురి పట్టణంలో విశేష స్పందన లభించింది. అవధాని నారాయణం బాల సుబ్రహ్మణ్యం తమ అవధాన పఠిమతో ప్రేక్షకులను కుర్చీలకు కట్టిపడే శారు. అవధానం ఆద్యంతం సాహితీప్రియులకు మకరందా న్ని అందించింది. తెలుగుభాష గొప్పదనాన్ని స్వర్ణపురి పట్టణ వాసులు అవధాని బాల సుబ్ర హ్మణ్యం కంఠం ద్వారా చవి చూశారు. పృచ్ఛకులు అడిగిన ప్రశ్నలకు అవధాని సమాధానాలను సావధాన చిత్తంతో చెప్పి ప్రేక్షకుల కరతాళ ధ్వనులను పొందగలిగారు. అప్రస్తుత ప్రసంగాన్ని నిర్వహించిన నారాయణం రాంబాబు సంధించిన ప్రశ్నలను ఆహుతులను కడుపుబ్బ నివ్వించాయి. అవధాన కార్యక్రమానికి సంచాలకులుగా వ్యవహరించిన దీవి శ్రీనివాసాచార్యులు సమన్వ యాన్ని పాటిస్తూ అవధానం సజావుగా జరిగేవిధం గా చేశారు. యాంత్రి గణితం విశేషంగా ఆకట్టు కొంది. పృచ్ఛకులు సంధించిన ప్రశ్నలు కఠినవైన ప్పటికీ అవధానికి వాటన్నింటికి అవలీలగా సమాధానాలు చెప్పి సభికుల మన్నలను పొందారు. అవధాన కార్యక్రమంలో ప్రతి అంశంమూ సభికులను విశేషంగా ఆకట్టుకొంది. పివిఎస్ఎస్వి ప్రసాద్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అభి వృద్ధి చెందినప్పటికీ మన తెలుగు భాషకున్న ప్రాముఖ్యత ఎనలేనిదన్నారు. స్వర్ణపురి పట్టణంలో సాహిత్యానికి సంబంధించిన ఒక కార్యక్రమం నిర్వహించాలని తలచడం, అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అవధానాన్ని పురస్క రించుకొని బ్రాహ్మణ మహాసభ తరపున అవధాని నారాయణం బాల సుబ్రహ్మణ్యంకు అవధాన కళాతపస్వి బిరుదును ప్రదానం చేశారు. అతిథులను ఘనంగా సత్కరించారు. ఇంతటి మంచి సాహిత్య కార్యక్రమాన్ని నిర్వహించిన బ్రాహ్మణ మహాసభ కమిటి సభ్యులను పట్టణ పుర ప్రముఖులు అభినందనలు తెలిపారు. బ్రాహ్మణ మహాసభ అవధాన కన్వీనర్ పులిపాక వెంకట సత్యసాయి వరప్రసాద్ (పివిఎస్ఎస్వి ప్రసాద్), ఎం. కృష్ణకిషోర్, దేశిరాజు బాలగంగాధరతిలక్, మాజేటి జగన్నాథరావు తదితరులు అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేశారు.



# ఉపాధ్యాయులు ఓటు హక్కును నమోదు చేయించుకోవాలి

**చిలకలూరిపేట, అక్టోబర్21,ప్రభాతవార్త:** కృష్ణ, గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు 2025 మార్చినెలలో జరుగుతున్నాయని, ఎపి ప్రైవేటు ఉపాధ్యాయులు, అధ్యాపకుల ఫోరం అధ్యక్షులు షేక్ జాఫర్ తెలిపారు. సోమవారం పలు ప్రైవేటు విద్యాసంస్థలలో ఉపాధ్యాయులను కలసి ఓటు మీద అవగాహన కల్పించి వారిని ఓటు హక్కు చేర్పించే విధంగా చర్యలు చేపట్టారు. ప్రతి గ్రాడ్యుయేట్ చేసిన అధ్యాపకులంతా ఓటు హక్కును కలిగి ఉండాలన్నారు. దీనికోసం దరఖాస్తులను పూర్తిచేసి తహసిల్దార్ కార్యాలయంలో అందచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు అధ్యాపకుల ఫోరం నాయకులు చుండి శివప్రసాద్, షేక్ హసీనా, అంజయ్య, ఆల్‌బి, లాల్‌బి, ఆదినారాయణ, సక్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ గ్రీవెన్స్‌కు ఐదు అర్జీలు

**తెనాలి, అక్టోబరు 21 (ప్రభాతవార్త) :** స్థానిక సబ్ కలెక్టర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు ఐదు అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ కె.వేణుగోపాలరావు పేర్కొన్నారు. సబ్ కలెక్టర్ సంజనా సింహ సూచనల మేరకు కార్యాలయ ఎఓ జి.సుధాకిరణ్మయి, తహశీల్దార్ వేణుగోపాలరావులు ప్రజలు నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ విభాగాల డివిజన్ అధికారులు పాల్గొన్న గ్రీవెన్స్‌లో వచ్చిన అర్జీల వివరాలను తహశీల్దార్ కె.వేణుగోపాలరావు మీడియాకు వివరించారు. అదే విధంగా తెనాలి మండల గ్రీవెన్స్‌కు 7అర్జీలు వచ్చినట్లు తెలిపారు. వీటిలో రెండు అర్జీలు రేషన్ కార్డు కోసం వచ్చాయని, నవంబర్‌లో రేషన్ కార్డుల సమస్య పరిష్కారం ఉంటుందన్నారు. మిగిలిన 5వ్యక్తిగత ల్యాండ్ సమస్యలని తెలిపారు. సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ సమస్య పరిష్కారం చేపడతామన్నారు.



# విద్యార్థులకు కంటి పరీక్షలు

**పెదకూరపాడు, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పాటిబండ్ల ఆర్‌సిఎం హైస్కూల్‌లో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ పి.వి.డి.శివరామారావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అత్తులూరు సమక్షంలో కంటి పరీక్షలు నిర్వహించారు. 165 మంది పరీక్షలు చేశారు. వారిలో నలుగురికి దృష్టి లోపం ఉన్నట్లు గుర్తిం చారు. వారికి ఉచితంగా కళ్ళజోళ్ళు ఇస్తామన్నా రు. 10 మంది విద్యార్థులకు సంబంధించి నేత్ర వ్యాధులకు చికిత్స చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సిస్టర్ విజయకుమారి, ఉపాధ్యాయులు నాగభూషణ్‌రెడ్డి, ఏఎన్ఎం నూర్జహాన్, ఆశ వర్కర్లు రమీజా, మల్లేశ్వరి, సుజాత, పద్మావతి పాల్గొన్నారు.



# మెరుగైన వైద్యసేవలను అందించేందుకు సూపర్‌స్పెషాలిటీ హాస్పటల్

**చెరుకుపల్లి, అక్టోబరు 21, ప్రభాతవార్త :** ప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందించేందుకు గ్రామీణ ప్రాంతాల్లో సైతం సూపర్‌స్పెషాలిటీ హాస్పటల్ నెలకొల్పటం అభినందనీయమని మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని గుళ్ళపల్లిలో అనూష స్పెషాలిటీ వైద్యాశాలను ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. వైద్యసేవలకు చెరుకుపల్లి మండలం శతాబ్దకాలంగా రాష్ట్రస్థాయిలో ఒక ప్రత్యేకమైన స్థానాన్ని కలిగిఉందన్నారు. అనూష స్పెషాలిటీ వైద్యసేవలు చెరుకుపల్లి మండలం, చుట్టుప్రక్కల ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకుని తగిన వైద్యసేవలను పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్బంగా వైద్యశాల ప్రధాన వైద్యురాలు డాక్టర్ అనూష మాట్లాడుతూ ప్రజలకు తక్కువ వ్యయంతో మెరుగైన వైద్యసేవలను అందించాలని దృఢ సంకల్పంతో హాస్పటల్‌ను నెలకొల్పటం జరిగిందని లక్ష్యాలకు అనుగుణంగా పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ఆళ్ళ వెంకటేశ్వర్లు, డాక్టర్ ఆళ్ళ అనురాధ, పల్లా విజయకుమార్, నాయకులు తాతా ఏడుకొండలు, గుడారంకయ్య, బొమ్మిడి రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, ఎంఆర్‌కె మూర్తి, పలువురు పార్టీ నాయకులు, ప్రముఖులు, స్థానికులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి పోటీలకు సెయింట్ థామస్ విద్యార్థులు

పొన్నూరు, అక్టోబరు 21,ప్రభాతవార్త: రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు పట్టణంలోని సెయింట్ థామస్ స్కూల్ విద్యార్థులు ఎంపికయినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ రోజ్ థామస్ సోమవారం తెలిపారు. ఈ నెల 15 తేదీన బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలలో అండర్-17బాల బలికల పోటీలు నిర్వహించారన్నారు. ఈ పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు పి.మోహన రామ సుభద్ర, ఎ.శ్రీనివాసరావు ఫెన్సి షింగ్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికయ్యారన్నారు.ఎంపికైన విద్యార్థులను డైరెక్టర్ పిడి థామస్, కోఆర్డినేటర్ ఆల్బిన్ జోసెఫ్, వ్యాయామ ఉపాధ్యాయుడు రుద్రపాటి అర్జునరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

# మంగళగిరిలో పలువురికి సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

## -స్థానిక నాయకుల ద్వారా చెక్కులు అందజేయించిన మంత్రి నారా లోకేష్

**మంగళగిరి, అక్టోబర్ 21,ప్రభాతవార్త :** అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో మేలుచేస్తుందని టిడిపి నాయకులు అన్నారు.సోమవారం సీఎం సహాయనిధి నుండి మంజూరైన చెకు ్కలను టిడిపి నాయకులు స్వయంగా లబ్దిదారుల ఇళ్ళకు వెళ్ళి అందజేశారు.మంగళగిరి పట్టణంలోని 22వ వార్డు శ్రీలక్ష్మీనరసింహస్వామి కాలనీకి చెందిన పొలన శ్రీనివాసరావుకు రూ.2లక్షలు,27వ వార్డు టిడ్కోకు చెందిన జంజనం వెంకటసాంబశివరావుకు రూ.20వేలు,మునగాల సాంబశివరావు రూ.25వేలు,31వ వార్డు షేక్ రజియాబేగంకు రూ. 25వేలు, మంగళగిరి మండలం కురగల్లు గ్రామానికి చెందిన కొమ్మూరు మరియ రోజాకు రూ.50వేలు అందజేశారు.చెక్కులు పొందిన లబ్దిదారుల కుటుంబ సభ్యులు మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర సివిల్ సప్లయి కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్ధసారధి,పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దమనస్సుతో రాష్ట్ర ప్రజలకు నేనున్నానని భరోసా కలి ్పస్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో గోవాడ దుర్గారావు,అబ్దుల్ మజీద్ వాకా మాధవరావు,షేక్ కరీముల్లా ,ఉద్దంటి ఆంజనేయులు,కాశీన కొండలరావు,లీలావతి,నాగుల్ బచ్చేబాయ్,వెంకట్రావు,నవీన్‌కుమార్, పాల్గొన్నారు.



# ఉమేష్ చంద్రకు నివాళి అర్పించిన పోలీస్ అధికారులు

**తెనాలి, అక్టోబరు 21 (ప్రభాతవార్త) :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్స వాన్ని పురస్కరించుకుని సోమవారం చెంచుపేటలోని ఐపీఎస్ ఉమేష్ చంద్ర విగ్రహం చెంత నిర్వహించిన కార్యక్రమంలో పోలీసు అధికారులు ఉమేష్ చంద్రకు ఘనంగా నివాళి అర్పించారు. తొలుత పట్టణంలో పోలీస్ అధికారులు, సిబ్బంది ఎన్‌సిసి క్యాడెట్స్ ర్యాలీలో పాల్గొని పోలీస్ అమరవీరులకు జోహార్లు అర్పించారు. ఈ సందర్బంగా డిఎస్పీ బి.జనార్ధనరావు మాటాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో నక్సల్స్ అణిచివేతలో ఉమేష్‌చంద్ర సాహసోపేతమైన చర్యలు, పోలీస్ విధులు నిర్వహించే వారికి స్ఫూర్తి దాయక మని అన్నారు. ట్రైనీ డిఎస్పీ ఎమ్ఎన్ భార్గవి మాట్లాడుతూ విధి నిర్వహణలో శాంతి భద్రతలు సక్రమంగా పరిరక్షించడమే అమరవీరులకు అందించే ఘనమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో పట్టణ సిఐలు మల్లిఖార్జునరావు, నిసార్‌బాషా, రమేష్‌బాబు, రూరల్ సిఐ శ్రీనివాసరావు తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# కర్లపాలెంలో ఆధార్ మొబైల్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలి

**కర్లపాలెం, అక్టోబర్21,ప్రభాతవార్త:** కర్లపాలెంలో ఆధార్ మొబైల్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో శ్రీనివాసరావు అన్నారు.సోమవారం ఆయన కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఈనెల22వ తేది నుండి 25వరకు కర్లపాలెం మండలంలో మూడు గ్రామాలలో ఆధార్ మొబైల్ క్యాంపులు ఉచితంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. కర్లపాలెం,యాజలి,గణపవరం పంచాయితీ పరిధిలో ఆధార్ మొబైల్ క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఆధార్ కార్డులో మార్పులు,చేర్పులు ఉన్నట్లయితే ఈ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఆయా గ్రామాలలో సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉంటారని అన్నారు.

